# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 28, డిసెంబర్ 2024 16 పేజీలు


## హిట్ అండ్ రన్ కేసుల పురోగతిపై చర్చ

### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటున్న జడ్జి సురేష్



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్27, ప్రభాతవార్త: జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మహబూబాబాద్ కన్వీనర్ రెవెన్యూ డివిజన్ ఆఫిసర్లు, తొర్రూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారి మెంబర్లుగా ఉండే కమిటీలో హిట్ అండ్ రన్ కేసుల పురోగతిపై శుక్రవారం చర్చించినట్లు జడ్జి సురేష్ తెలిపారు.

16లో...

## నల్లబెల్లిలో పెద్దపులి సంచారం

- భయభ్రాంతులకు గురైన రుద్రగూడెం, కొండాయిల్‌పల్లి గ్రామస్తులు
- వ్యవసాయ భూమిలో పెద్దపులి అడుగులను గుర్తించిన రైతులు, గ్రామస్తులు
- పెద్దపులిగా నిర్ధారించిన రేంజ్ ఆఫీసర్ రవికిరణ్



నల్లబెల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త : ఉదయాన్నే వ్యవసాయ పనుల కోసం వెళ్లిన రైతులు, కూలీలకు ఆ వ్యవసాయ భూమిలో ఏదో అడవి జంతువు పాదముద్రలు కనిపించడంతో అందులో కొంత మంది రైతులు పెద్దపులి పాదముద్రలుగా గుర్తించి భయభ్రాంతులకు గురైన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం, కొండాయిల్‌పల్లి గ్రామాల శివారులోని వ్యవసాయ భూముల్లో చోటుచేసుకుంది. రైతులు, కూలీల కథనం ప్రకారం రుద్రగూడెం గ్రామ శివారులోని రగుసాల హనుమంతు, మంద రాజిరెడ్డి, నూటెంకి మంకయ్య అనే రైతులతో పాటు మరికొంత మంది రైతుల మిర్చితోట, ఇతర పంట చేల్లల్లో వ్యవసాయ పనుల కోసం వెళ్లిన రైతులకు, రైతు కూలీలకు ఆ వ్యవసాయ భూమిలో పులి పంజ మాదిరిగా పాదముద్రలు పడటాన్ని గమనించడంతో రైతులు, రైతు కూలీలు, గ్రామస్తులు, భయభ్రాంతులకు గురయాన్నరు.

2 లో..



2 లో..

## నిత్యాన్నదాన సత్రానికి మోక్షమెప్పుడో..?

### నిధులున్నా భవన నిర్మాణ పనులు ముందుకుసాగని వైనం

పాలకుర్తి, డిసెంబరు 27 ప్రభాతవార్త: జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం... రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాలో ఒకటి. ఏటా ఇక్కడ మహాజాతరతో పాటు నిత్యంపూజలు, కార్తీకమాస ఉత్సవాలు, శ్రావణమాస ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తుంటారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల నుంచే కాక రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఇక్కడ వస్తుంటారు. స్వామివార్లను దర్శించుకుని పూజలు చేస్తుంటారు.

## పోరు కన్నా.. ఊరు మిన్న

### మన ఊరికి తిరిగి రండి.. ఎస్పీ శబరిష్

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త: డిజిపి డా. జితేందర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు "పోరు కన్నా ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి " అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ డా. శబరిష్ , సిపిఐ మావోయిస్టు పార్టీ రాష్ట్రకమిటీ కార్యదర్శిగా పనిచేయుచున్న ...




వివరాలు 2 లో..



16లో...

## రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలి వరంగల్ పోలీస్

### కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హన్మకొండ బ్యూరో ప్రభాత వార్త డిసెంబరు 27. ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులకతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శుక్రవారం కమిషనరేట్ కార్యాలయ ములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

# నిత్యాన్నదాన సత్రంకు మోక్షమెప్పుడో..?

మొదటి పేజీ తురువాయి..





అంతటి ప్రాధాన్యత ఉన్న ఈ ఆలయంలో శాశ్వత నిత్య అన్నదాన సత్రం ఏర్పాటు ఏళ్లుగా అమలుకు నోచుకోవడం లేదు. ఏటేటా దాతలు ఆర్థికసాయం చేస్తున్నా ఇప్పటివరకు భవననిర్మాణ పనులు మాత్రం అసంపూర్తి గానే ఉన్నాయి. దీంతో స్వామివారి చంతన అన్నప్రసాదాలు స్వీకరించాలనుకుంటున్న భక్తులు తిప్పలు తప్పడంలేదు. రాష్ట్రంనలుమూలల నుంచి వచ్చే పర్యాటకులు సైతం ఇబ్బంది పడుతున్నారు. సోమేశ్వరాలయానికి ఏటా సుమారు కోటిన్నర వరకు ఆదాయం వివిధ రూపాల్లో సమకూరుతుంది. బ్రహ్మోత్సవాల సమయంలోనే సుమారు రెండు లక్షలమంది భక్తులు వస్తారు. నిత్యాన్నదానం పేరిట దేవస్థానం వారు 2013నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. ఆలయం తరఫున కూడా కొంతమేర జమ చేస్తున్నారు. ఇక అన్నదాన సత్రం శాశ్వత భవన నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చారు. 2016లో అప్పటి ఎంపీ అనందభాస్కర్ తననిధుల నుంచి పదిలక్షలు కేటాయించారు. మాజీ ఎంపీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి కూడా రూ.5లక్షలు భవన నిర్మాణానికి చేయూతనిచ్చారు. అప్పటినుంచి భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొందరు దాతలు విరాళాలు ఇచ్చినా... పనులుమాత్రం సకాలంలో పూర్తి కావడం లేదు. అలాగే భవన నిర్మాణ పనులు, నిత్యాన్నదాన కార్యక్రమం అమలు చేయడానికి దేవాదాయశాఖ అధికారులు కూడా ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. పాలకమండలి సభ్యులుకూడా ఏమాత్రం పట్టింపులేనట్లుగానే వ్యవహరిస్తుంటారు. ముందస్తు సిబ్బంది నియామకం, భవననిర్మాణ పనులు పూర్తిచేయడానికి సాహసం చేయడం లేదు. నిధులలేమి కూడా ఒకారణంగా తెలుస్తోంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు నిత్యానద్నాన అమలుకు పక్కాప్రణాళికతో ముందుకు సాగాలని భక్తులు కోరుతున్నారు.

**విషయం ఉన్నతాధికారులకు తెలియజేస్తాం..: మోహన్ బాబు (సోమేశ్వరాలయ, ఈవో)**

నిత్యాన్నదాన్న సత్రం భవన నిర్మాణం, కార్యక్రమం అమలు విషయం దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. సాధ్య అసాధ్యాలపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకుంటారు. దాతలు ఇస్తున్న విరాళాలను రికార్డుల్లో నమోదు చేసి పొందుపరుస్తున్నాం.

# నల్లబెల్లిలో పెద్దపులి సంచారం



మొదటి పేజీ తురువాయి..



నర్సంపేట రేంజ్ అటవీశాఖ అధికారి రవికిరణ్ పెద్దపులి సంచరించిన గుర్తులు కలిగిన వ్యవసాయ భూముల వద్దకు వెళ్లి పరిశీలించారు.

గురువారం రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో వ్యవసాయ భూముల్లో కుక్కలు పరుగెత్తుతూ సుమారు గంట పాటు అరుస్తూ ఉండటాన్ని కొందరు గమణించి సామాన్యంగా అరుస్తున్నాయి కాదా అని భావించినట్లు పేర్కొన్నారు. తీరా శుక్రవారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులకు, రైతు కూలీలకు ఈ అడుగులు కనిపించడంతో రాత్రి వేళ ఈ ప్రాంతంలో పెద్దపులి సంచరించడాన్ని గమణించిన కుక్కలు అరుస్తూ వెంబడించినట్లు అనిపించిందని గ్రామస్తులు పేర్కొన్నారు. సమీప కొండా పూర్ గ్రామ శివారులోని అడవుల నుండి ఈ ప్రాంతానికి పెద్దపులి వచ్చి వ్యవసాయ భూముల నుండి రుద్రగూడెం మీదుగా కొండాయిల్‌పల్లి గ్రామం వైపు వెళ్లినట్లు స్థానికులు గుర్తించారు. ఈ విషయం మండలంలోని అన్ని గ్రామాల్లో దావణంలా వ్యాపించి మండల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మరో పక్క పెద్ద పులినా, ఏదో అడవి జంతువు గుర్తులా అని అనుమానం వ్యక్తం చేస్తూ బిక్కు బిక్కుమంటున్న స్థానిక ప్రజలు నర్సంపేట అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో

**వ్యవసాయ భూముల్లో సంచరించింది పెద్ద పులే... అటవీశాఖ రేంజ్ అధికారి రవికిరణ్**

శుక్రవారం మండలంలోని రుద్రగూడెం గ్రామంలోని వ్యవసాయ భూముల్లో పుద్దపులి అడుగులను గుర్తించిన గ్రామస్తులు నర్సంపేట ఫారెస్టు అధికారులకు సమాచారం అందించడంతో పులి అడుగులు కనిపించిన ప్రాంతానికి చేరుకున్న ఫారెస్టు రేంజ్ అధికారి రవికిరణ్ అడుగులను పరిశీలించి పెద్దపులి అడుగులుగా నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, రైతు కూలీలు సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఎవరికైనా పెద్దపులి కనిపించినట్లయితే అప్రమత్తంగా ఉండి వెంటనే ఫారెస్టు అధికారులతో పాటు పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. అనంతరం సమీప గ్రామాల రైతులకు, రైతు కూలీలకు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం చేపట్టడంతో పాటు రాత్రి వేళ ఒక్కరొక్కరిగా వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లకుండా సమూహంగా ఏర్పడి కర్రను దగ్గరగా ఉంచుకొని టార్చిలైట్ లాంటి పరికరాలను వెంట తీసుకెళ్లాలని ఆయన సూచించారు. వీరి వెంట స్థానికులు, రైతులు అటవిశాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిన దేశం

**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. స్థానిక బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి యాకుబ్‌పాషా, కన్నెబోయిన వెంకన్న, శివకృష్ణ, మంగ మల్లేష్‌లతో పాటు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



# పోరు కన్నా.. ఊరు మిన్న

మొదటి పేజీ తురువాయి..





తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంకి చెందిన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ యొక్క తల్లి అయినా బడే బతుకమ్మ ని, రాష్ట్ర కమిటీ సభ్యుడుగా, భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కార్యదర్శిగా పనిచేయుచున్న గోవిందరావుపేట మండలం, మొద్దులగూడెం గ్రామంకి చెందిన కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ యొక్క భార్య అయినా సుజాత ని కలిసి వారి ద్వారా తమ కుటుంబ సభ్యులను తిరిగి జనజీవన స్రవంతిలోకి రావాలని, వారి కుటుంబంతో కలిసి ప్రశాంతంగా జీవించాలి అని జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ పిలుపునిచ్చారు.కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ యొక్క భార్య అయినా సుజాత మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పార్టీ కి ఆదరణ తగ్గుతున్న క్రమంలో ఇప్పటికైనా పార్టీని వదిలి సరెండర్ అయ్యి మిగిలిన జీవితాన్ని మాతో,మా కుటుంబంతో గడపాలని కోరుకుంటున్నానని తెలిపారు.బడే చొక్కారావ్ తల్లి బడే బతుకమ్మ మాట్లాడుతూ నా ఆరోగ్యం బాగా వుండడం లేదని, ఉండడానికి ఇల్లు కూడా లేదు, నన్ను చూసుకోవడానికి ఎవరు లేరు, నిన్ను చూడాలని వుంది, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్ చెప్పినట్టు వచ్చి సరెండర్ అయ్యి నాతో జీవించాలని అని తెలిపారు.ఈ సందర్బంగా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం తరపున పునరావాసం కల్పిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఎస్పి మావోయిస్టు కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, పస్రా సీఐ రవీందర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, పస్రా ఎస్సై కమలాకర్ లు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివి



**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** భారతదేశ ప్రధానమంత్రిగా పదేళ్లపాటు దేశ ప్రజలకు మన్మోహన్‌సింగ్ అందించిన సేవలు మరువలేనివని, ఆయన మరణం దేశానికి తీరని లోటని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు బీరం శ్రీపాల్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, ఎడ్ల నరేష్‌రెడ్డి, బొల్లికొండ మధు, చంటి స్వామి, రసూల్, వీరస్వామి, ఎలమందల శ్రీనివాస్, సూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** గూడూరు మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒక యువకుడు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని మహబూబాబాద్ ప్రధాన రహదారిపై రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ బొడ్డుపెల్లి లింగయ్య(35) తీవ్రంగా గాయపడగా గాజులగట్టు ప్రాంతానికి చెందిన మరో యువకుడు మనోజ్ కూడా గాయపడ్డాడు. కాగా వీరిలో పరిస్థితి సీరియస్‌గా ఉన్న లింగయ్యను తొలుత మహబూబాబాద్‌కు ఆ తర్వాత వరంగల్ ఎంజిఎంకు తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. జరిగిన సంఘటనపై ఫిర్యాదు అందిన తర్వాత కేసు నమోదు చేస్తామని తెలిపారు. కగా మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

నర్సంపేట, డిసెంబర్ 27, (ప్రభాతవార్త



పట్టణంలోని ద్వారకపేట శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం లోక కళ్యాణం సర్వమానవ కోటి క్షేమం కోసం శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి మంగళశాసనాలతో పుణ్య దంపతులు గొట్టేపర్తి త్రివేణి రాంజేందర్‌ల 25వ రజతోత్సవ సిల్వర్ జుబ్లీ వివాహ వేడుకల శుభసందర్భంగా వారి ఆధ్వరనయంలో మానవ సేవయే సర్వప్రాణి సేవగా ప్రకృతి మానవాళి, కుటుంబ శ్రేయస్సు కొరకై స్వీయ ఆధారణ సర్వదారణ అనే సునంకల్పంతో శ్రీలక్ష్మి అలువేలుమంగ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ ఉ. వేదాంత పండితులు ఆరుట్ల వెంకటాచర్యులు, స్థానాచార్యులు శ్రీధరా చార్యులు కళ్యాణ మహోత్సవం దంపతుల భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు.

## అక్రమ నాలా నిర్మాణాలను పరిశీలించిన పీసీసీ సభ్యులు పెండెం

నర్సంపేట, డిసెంబర్ 27, (ప్రభాతవార్త



పట్టణంలోని 18వ డివిజన్లో అక్రమంగా కట్టదాలను మున్సిపల్ అధికారులు వెంటనే తొలగించి పలు అభివృద్ధి పనులకు అడ్డంకులు లేకుండా సహకారం చేయాలని పిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడితోనే నర్సంపేట పట్టణా అభివృద్ధి సాధ్యమని పలు అభివృద్ధి పనులకు నడుస్తున్న క్రమంలో అక్రమంగా కట్టిన ఇండ్లతో ఇబ్బంది జరుగుతుందని వాటిని త్వరగా తొలగించి అభివృద్ధి పనులకు సహకారం అందించాలని మన పట్టణంలోని సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల పనులు నడుస్తున్న సందర్భంలో అక్రమ కట్టడం వల్ల ఇబ్బందులు జరుగు తున్నాయి. ప్రజలు గమనించి వార్డులో పలు అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. 18వ డివిజన్ కౌన్సిలర్ బత్తిని రాజేందర్, మున్సిపల్ ఏఈ మున్సిపల్ సిబ్బంది, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పలువురికి గాయాలు

చెన్నారావుపేట, డిసెంబర్ 27, (ప్రభాతవార్త

ఆటో బోల్తా పడి పలువురికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పర్వతగిరి మండలం ఏనుగల్లుకు చెందిన ప్రయాణికులు ఆటో నెక్కొండ నుండి నర్సంపేటకు వెళ్తుండన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోన ప్రధాన రహదారి జాగృతి విద్యానికేతన్ పాఠశాల సమీపంలో చిన్నారిని తప్పించబోయారన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడిందన్నారు. ఈ ఘటనలో పలువురికి గాయాలు కాగా నితిన్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం నర్సంపేట ఆసుపత్రికి తరలించారన్నారు.

## పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సర్పంచ్‌ల వినతి

నెక్కొండ, డిసెంబర్ 27, (ప్రభాతవార్త



పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సర్పంచ్‌లు మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించి శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో బిల్లులు చెల్లించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉదృతం చేవడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడిన నిందితురాలు అరెస్ట్

**- రూ.13లక్షల విలువైన బంగారు ఆభరణాలు**

**- మారుతి కారు స్వాధీనం**

జనగామ టౌన్, డిసెంబరు 27 (ప్రభాతవార్త :

రద్దీ ప్రదేశాలైన బస్టాండ్ పరిసరాలలో ప్రజల దృష్టిని మరల్చి దొంగతనాలకు పాల్పడిన నిందితురాలును అరెస్టు చేసి రూ.13లక్షల విలువైన బంగారు ఆభరణాలు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు జనగామ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కర్నూలు జిల్లా బుదారిపేట గ్రామానికిచెందిన నిందితురాలు అక్కింతల సంధ్య హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారని, నిందితురాలు గతంలో హైదరాబాద్ చుట్టుపక్కల ఇతర జిల్లాల పోలీస్‌స్టేషన్‌పరిధిలో దొంగతనాలు చేసి జైలుకు కూడా వెళ్లివచ్చినట్లు తెఇపారు. కాగా, నిందితురాలు సంధ్యకు రాణి అనె ఆమె పరిచయం కాగా, తనతో ఆమె తన కుటుంబ సమస్యలను సంధ్యకు తెలుపగా ఇద్దరు కలిసి దొంగతనం చేసి ఎక్కువ సంపాదించవచ్చని చెప్పి అక్టోబరు, 6వ తేదీన నిందితులు సంధ్య, రాణి హైదరాబాద్ నుంచి బయలుదేరి ఘట్కేసర్‌కు వెళ్ళి అక్కడి నుండి జనగామకు బస్‌లోవచ్చి అక్కడ ఏం దొంగతనము కాకపోవడముతో తిరిగి జనగామ నుండి హన్మకొండకు వెళ్ళే బస్‌ఎక్కి మార్గమధ్యంలో స్టేషన్‌ఘనపూర్ దాటిన తరువాత ఒకస్టేజ్ వద్దదిగి అక్కడ నుండి హైదరాబాద్ కు వెళ్ళే ఉప్పల్ ఎక్స్‌ప్రెస్‌బస్‌ను సాయంత్రం ఎక్కినట్లు తెలిపారు. కాగా, ఆబస్సులో బాధిత ఫిర్యాది ముగ్గురు కూర్చునే సీట్లో తనకాళ్ళ మీద ఒకబ్యాగ్ పెట్టుకొని చివరకు కూర్చోగా, నిందితురాలు సంధ్య రెండు సీట్లు కలిగి వున్న సీట్లో చివర వైపు కూర్చున్నది. సంధ్య వెనక సీట్లో రాణి కూర్చుందన్నారు. ఎవరు కూడా తనను గుర్తు పట్టకుండా ఉండటానికి తనముఖానికి స్కార్ఫ్ కట్టుకున్నదని, కొద్దిసేపటి తరువాత తన ప్రక్కన వున్న బాధిత ఫిర్యాదురాలు తను కాళ్ళునొప్పి వస్తున్నాయని చెప్పగా వెంటనే నిందితురాలు సంధ్య అట్టి బ్యాగును తన కాళ్ళ మధ్యలోపెట్టుకొని, వెంటనే సంధ్య, రాణిని తన పక్కకు కూర్చోవడానికి రమ్మని పిలువగా, ఆమె సంధ్య కాళ్ళ ముందు నుండి వెళ్లుతున్న సమయంలో రాణి బాధిత ఫిర్యాదిబ్యాగులో నుండి ఒకబ్యాగ్‌ను తీసుకొని తన హాండ్ బ్యాగ్‌లో పెట్టుకుందన్నారు. బాధిత ఫిర్యాదిరాలుతో పాటు నిందితులు ఇద్దరు సంధ్య, రాణి కూడా జనగామ బస్టాండ్‌లో దిగి, బస్టాండ్ నుండి బయటకు వచ్చి హైదరాబాదు కు వెళ్ళిపోయారన్నారు. కాగా, బాధితఫిర్యాదిరాలు ఇంటికి వెళ్ళిన తరువాత చూసుకోగా బంగారు అభరణాలుగల బ్యాగ్ కనపడకపోవడంతో ఇట్టి విషయమై జనగామ పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు చేసినట్లు తెలిపారు. వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సూచనల మేరకు ఏసీపీ పార్థసారది పర్యవేక్షణలో జనగామ ఇన్స్పెక్టర్ పి. దామోదర్‌రెడ్డి, ఎస్ఐ ఎం.భరత్ సిబ్బందితో పక్కాస మాచారంతో గురువారం పెంబర్తి వై జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా టీఎస్ 15 ఇఎస్ 4566నంబరుగల కారు జనగామ పోలీసులను చూసి కొద్ది దూరంలోఆపి పారిపోయే ప్రయత్నం చేయగా నిందితురాలును పట్టుకోగా డ్రైవరు పారిపోయినట్లు తెలిపారు. అనంతరం నిందితురాలును విచారించగా ఆమె చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. వెంటనే నిందితురాలి నుంచి 171.23గ్రాముల బంగారు వస్తువులు 48.11గ్రాముల చంద్రహారం, 44.64గ్రాముల చేతికడియాలు, 13.92గ్రాములు చెవికమ్మల బుట్టాలు, 8.14గ్రాముల రెండుజతల చెవికమ్మలు, 42.83గ్రాముల రుబీస్‌చైన్, 10.56గ్రాముల నక్లెస్, 3.03గ్రాముల మాటీలు ఆభరణాలు వాటి మొత్తం విలువ రూ.13లక్షల ను స్వాధీనము చేసుకొని పంచనామాతో పోలీసు స్టేషన్‌కు తీసుకురావడం జరిగిందని తెలిపారు. కాగా, నిందితులు ఇద్దరు కలిసి సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ పోలీసుస్టేషన్, ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్, జనగామ పోలీసు స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకు న్నారన్నారు. నిందితులని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ ఇన్స్పెక్టర్ పి.దామోదం రెడ్డి, ఎస్ఐ ఎం.భరత్, హెడ్‌కానిస్టేబుల్ కె. కుమారస్వామి, కానిస్టేబుళ్లు టి.రామన్న, బి.కర్ణాకర్, మౌనిక, అనిల్‌కుమార్ లను స్టేషన్ సిబ్బందిని వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝ అభినందించినట్లు తెలిపారు.

# ఎంజిఎంలో మృతి నర్సంపేటలో పోస్టుమార్టం

**- మృతికి కారణాలపై స్పందించిన పోలీసులు**

చెన్నారావుపేట, డిసెంబర్ 27, (ప్రభాతవార్త

ఏదైనా ఘటన జరిగితే ఆ ప్రాంతాన్నే ప్రామాణికంగా తీసుకొని పోలీసులు తదుపరి విచారణ చేపడుతుంటారు. ఇందుకు బిన్నంగా జిల్లా కేంద్రంలో చనిపోయిన మహిళను చివరకు నర్సంపేటలో పోస్టుమార్టం చేయించిన సంఘటన మండలంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బోజర్వు గ్రామానికి చెందిన పీరాల మల్లయ్య- రాజమ్మ దంపతుల కూతురు యాదలక్ష్మి(36)ని ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన మెట్టుపల్లి వెంకన్నకు ఇచ్చి వివాహం జరిపించారన్నారు. ప్రస్తుతం భర్త దూరంగా ఉండటంతో 7వ తరగతి చదువుతున్న కుమారుడుతో కలిసి యాదలక్ష్మి తల్లిగారిల్లు బోజర్వులోనే ఉంటుందన్నారు. మూర్ఛవ్యాదితో పాటు ఆరోగ్యం బాగా లేదన్నారు.

-నాటు వైద్యం వికటించి...

ఎంజిఎంలో చేరిక...

గ్రామంలో నాటు వైద్యం అని దీర్ఘకాలిక వ్యాదులకు మందులు ఇస్తామని పలువురు వ్యక్తులు తిరుగుతుంటారన్నారు. ఈ క్రమంలోనే యాదలక్ష్మి రూపాయలు మూడు వేలు చెల్లించి కాస్మోటిక్ నాటువైద్యం మందులు కొనుగోలు చేసిందన్నారు. వాడుతున్న క్రమంలో అనారోగ్య సమస్యలు ఏర్పడ్డాయన్నారు. ఈ నెల 17న వరంగల్‌లోని ఎంజిఎంలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూనే ఆరోగ్యం విషమించి గురువారం అర్ధరాత్రి మృతిచెందిందన్నారు.

-నర్సంపేటలో పోస్టుమార్టం....

కాగా మహిళా మృతి చెందగానే బంధువులు అదే రాత్రి బోజర్వు గ్రామానికి తీసుకొచ్చారన్నారు. శుక్రవారం అంత్యక్రియలు చేయాల్సి ఉండగా మృతికి గల కారణాలపై అనుమానాలు నెలకొన్నాయి. అప్పటికే సామాజిక మాధ్యమాలలో వచ్చిన ఘటనల నేపథ్యంలో స్థానిక పోలీసులు అప్రమత్తం



అయ్యారు. నేరుగా చెన్నారావుపేట పోలీసులు గ్రామానికి చేరుకొని వివరాలు ఆరా తీశారు. మరో వైపు ప్రభుత్వం సంబంధించిన వైద్యులతో పాటు మరికొంత మంది రంగంలోకి దిగారు. సదరు మహిళా అనారోగ్యమా... లేదంటే కొనుగోలు చేసిన మందులు వికటించాయా అనేది పలు కోనల్లో ఆరా తీశారు. ఏదేమైనా పోస్టుమార్టం చేయాల్సిందేనని పోలీసులు పేర్కొన్నారు. దీంతో దహన సంస్కారాల కోసం సిద్దంగా ఉంచిన మహిళా మృతదేహాన్ని చివరికి నర్సంపేటకు తరలించి పోస్టుమార్టం పూర్తి చేశారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతోనే పోస్టుమార్టం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఏదేమైనా పలు నాటకీయ పరిణామాల నేపథ్యంలో పోస్టుమార్టం పూర్తి చేయగా మృతికి గల కారణాలు తేలిస్తేనే అసలు విషయం బయటపడుతుందని వారి బంధువులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి పరామర్శ

బచ్చన్నపేట, డిసెంబరు27 (ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు జంగిడి సిద్దులు తండ్రి జంగిడి పర్షయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు మండల నాయకులు బాల్‌రెడ్డితో కలిసి పరామర్శించారు. ఆయన మృతి చాలా బాధాకరమని ఆకుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోడూరు మహేశ్వారి, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు దిడిగే రమేష్, దేవరకొండ రమేష్, మాజీ ప్రజాప్రతినిధులు వేముల వెంకట్, పిన్నింటి బాపురెడ్డి, మసుద్, యూత్ కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు హరిష్, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## బ్రాండ్ షాప్ తనిఖీ చేసిన ఎక్సైజ్ ఎస్సై

మహాముత్తారం, డిసెంబర్ 27, (ప్రభాతవార్త



మహాముత్తారం మండలం లోని యామనపల్లి లోని లక్ష్మి నరసింహ వైన్స్, తెలంగాణ వైన్స్ లలో కొనుగోలు చేసిన బీర్ లలో కల్తీ మద్యం రావడంతో వార్త కథనం వచ్చింది. ఈ నేపథ్యంలో కాటారం ఎక్సైజ్ ఎస్సై బి.కిష్టయ్య శుక్రవారం తనిఖీ చేసి వివరాలు సేకరించినట్లు తెలిపారు.

## భూతగదాలతో వ్యక్తి దారుణ హత్య

కాటారం, డిసెంబర్ 27, (ప్రభాతవార్త జయశంకర్



భూపాలపల్లి జిల్లా కాటారంలో శుక్రవారం భూతగదాలతో నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. కాటారం సీఐ ఈ.నాగార్జున రావు తెలిపిన వివరాల మేరకు.. కాటారం మండలకేంద్రంలోని ఇప్పలగూడెంకు చెందిన దొంగిరి బుచ్చయ్య(65)కు అదే గూడెంకు చెందిన సోదారి లింగయ్యల మధ్య గత కొన్నేళ్లుగా భూవివాదం నడుస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం భూవివాదం చెలరేగగా మాటా మాటా పెరగడంతో అక్కడే ఉన్న లింగయ్య కొడుకు సోదారి పవన్ కర్రతో బుచ్చయ్యపై దాడిచేయగా అక్కడికక్కడే మృతిచెందినట్లుగా సీఐ వెల్లడించారు. మృతుడి భార్య సారమ్మ ఫిర్యాదు మేరకు కాటారం ఎస్సై 2 ఏ.శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా కాటారం మండలంలో ఇది రెండో భూ వివాద హత్య కాగా స్థానికంగా చర్చనీయాంశమవుతున్నది. గత కొన్ని రోజుల క్రితం కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామానికి చెందిన మారుపాక సారయ్యను భూమి విషయంలో సొంత తమ్ముడి కుటుంబీకులే హత్య చేసిన ఉదంతం మరువక ముందే కాటారం మండలకేంద్రంలో మరో భూవివాద హత్య చోటుచేసుకోవడంపై కలకలం సృష్టించింది.

## ఆర్థిక చాణక్య మన్మోహన్‌సింగ్ మరణం దేశార్థిక వ్యవస్థకు తీరనిలోటు

గార్ల, డిసెంబర్27 (ప్రభాతవార్త:

పివి నర్సింహారావు ప్రభుత్వ హయాంలో ఆర్థికశాఖమంత్రిగా ఆర్థిక సంస్కరణ తెచ్చి దేశాన్ని ఆర్థికంగా ముందంజలో నిలిపిన ఆర్థిక చాణక్య భారతదేశ మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణం దేశ ఆర్థిక వ్యవస్థకే తీరని లోటని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సూచించారు. అనారోగ్యానికి గురై కనుమూసిన భారతదేశ మాజీప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ వార్తపట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తు శుక్రవారం స్థానిక నెహ్రుసెంటర్‌లో మండల కాంగ్రెస్‌పార్టి ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాజీ జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, మాజీఎంపిపి మాలోత్ వెంకటలాల్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండలనాయకు లతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆర్‌బిఐ గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యునిగా, దేశార్థికశాఖమంత్రిగా, దేశ ప్రధానిగా మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించి పదవులకే వన్నె తెచ్చిన గొప్పమేధావి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని అన్నారు. దేశప్రధాని పివినరసింహారావు హయాంలో ఆర్థికశాఖ మంత్రిగా దేశార్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఆర్థిక చాణక్యుడని, అందుకే ఈనాడు దేశార్థిక వ్యవస్థ పరిపుష్టిగా ఉండంటే ఆయన గొప్పతనమేనని, ఆఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దేశం గర్వించ దగ్గ అంతటి గొప అపరమేధావి, ఆర్థికచాణక్యుడిని కోల్పోవడం దేశానికే తీరని లోటని తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టి మండలఅధ్యక్షులు ధనియాకుల రామారావు, మండలవర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఏఎంసి మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరావు, పాల్బ్రికిషన్, చాంద్‌మల్, హథీరాంనాయక్, కోలకుమార్, కళావతి, చిలకబాబు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కంబలి రాములుపై మతోన్మాదుల దాడిని ఖండిస్తున్నాం

### డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, తిరుపతి

మహాముత్తారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రా మఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు పై మతోన్మాద మూకలు భక్తి ముసుగు వేసుకుని ఉద్దేశపూర్వకంగా చేసిన దాడిని, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్ ) నారాయణపేట జిల్లా తరవున ఖండిస్తున్నట్లు డిటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, తిరుపతి ఖండిస్తున్నట్లు ప్రకటించారు. సదరు బడిలో ఈ నెల 21న, విద్యార్థులను లెక్కలు అడిగిన పాపానికి, సరిగా లెక్కలు అప్పచెప్పనందుకు, విద్యార్థిని పక్కకు నిలబెట్టినదుకు ప్రతిగా, కాలితో అయ్యప్ప మాల వేసుకున్న స్టూడెంట్ ను తన్నాడనే, దుష్ప్రచారం చేసి దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, 23 వతేదీ వరకు ఒక సెక్షన్ను సమీకరించి, ప్రణాళిక బద్ధంగా అతనిపై దాడి చేసి, క్షమాపణ చెప్పినా వినకుండా, అక్కడున్న మాలను ధరించిన విద్యార్థి,మరియు, ఇతర స్వాములు అనబడే వారి కాళ్లకు మొక్కించడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. దాడికి గురైన బాధిత టీచర్ దళితుడు కావడం ఇక్కడ గమనార్హం. ఆ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఉండగా ఈ సంఘటన జరగడం ఉపాధ్యాయుల యొక్క మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుందన్నారు. అంతేకాకుండా ఈ సంఘటన జరిగినప్పుడు విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, లేకుండా హిందుత్వ సంఘాలు,స్వాములు అనే వాళ్ళు ఈ విషయాన్ని పూర్తిగా తమ పరిధిలోకి తీసుకొని , కొట్టడం,చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, భయభ్రాంతులకు గురి చేయడం, చట్ట వ్యతిరేకమైనది అమానవీయమైనదన్నారు. విద్యార్థులు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని, సమాజంలోని ఎలాంటి మూడ విశ్వాసాలకు బానిసగా మారి, శిరస్సు వంచడం, పాదాలకు నమస్కరించడం వంటి పనులు చేయకూడదని చెప్పే ఉపాధ్యాయుల చేతనే విద్యార్థుల కాళ్లు మొక్కించడం, దాని వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం,కుట్రపూరితంగా ప్రణాళిక బద్ధంగా చేసిన భౌతిక, మానసిక దాడిగా పరిగణిస్తున్నామన్నారు. అంతే కాకుండా దాడికి సూత్ర దారులైన నిందితులపై, ఉపాధ్యాయుడు రాములు పెట్టిన కేసును అక్కడి పెద్దలంతా ఒత్తిడి చేసి, విరమించుకునేలా చేయడం కూడా అత్యంత దుర్మార్గమైనదిగా స్పష్టం చేస్తున్నా మన్నారు. ఈ దాడి విషయాన్ని ప్రభుత్వం, పోలీసులు సీరియస్ గా తీసుకొని నిందితులపై కేసులను నమోదు చేసి,వెంటనే జైలుకు పంపాలని, డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు పని చేసే చోట్ల భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ప్రకటించారు.

## మౌనం వీడీ మాట్లాడండి

### సమగ్ర శిక్ష సహ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

### డిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాంసింగ్, విజయ్ కుమార్

మహాముత్తారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 17 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్ష లకు గాను రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యాలయాలలో పనులు స్తంభించిపోయాయి. పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న వేళ విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగే అటువంటి అవకాశం ఉంది. నష్టం జరిగేంత చూడకుండా విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, ఇప్పుడైనా,తర్వాత నైనా పరిష్కరించేది మీరే కాబట్టి, ఏదైనా ఒక స్పష్టమైన హామీ ఇచ్చి, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేసి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నట్లు డిటిఎఫ్ మహాముత్తారం మండల అధ్యక్షులు జాటోత్ రాంసింగ్ ప్రధాన కార్యదర్శి బి. విజయ్ కుమార్ శుక్రవారం ప్రకటించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతూ వున్నా రీత్యా అతి తక్కువ వేతనంతో పనిచేస్తూ, ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తున్న సహచర ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. నిరసన కార్యక్రమాలలో ఉన్న కేజీబీవీ, ఉపాధ్యాయుల స్థానాలలో ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పేరిట కేటాయించడం సరి అయిన నిర్ణయం కాదన్నారు. అట్టి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని , ప్రత్యామ్నాయ మార్గాలను వెతకకుండా వారి సమస్యలను మాత్రమే పరిష్కారం చేసి, త్వరగా వారి వారి విధులలో చేరే విధంగా, చూడాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

## సీతారామ పేజ్ వన్ ప్రాజెక్టును అమలు చేయాలి

### -తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్‌రావు

గార్ల, డిసెంబర్27 (ప్రభాతవార్త:



ఇల్లందు నియోజకవర్గ గార్ల, బయ్యారం, కారెపల్లి, కామేపల్లి, ఇల్లందు మండలాలకు తాగు, సాగు నీరందించేలా సీతారామ పేజ్ వన్ ప్రాజెక్టును అమలు చేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట నిర్మాణానికి సంబందించి ఏర్పాటు చేసిన ఫేజ్‌వన్ కాలువను వారి హయాంలోనే ఉల్లంఘించి నిర్మాణం చేపట్టకపోవడంతో ఇల్లందు నియోజక వర్గానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోరంకనకయ్య ప్రాజెక్టు ఫేస్‌వన్ కాలువ విషయమై మాట్లాడకపోవడం, మంత్రులు సైతం నిర్మాణం విషయంలో స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ప్రాజెక్టు ఫేస్ కాలువ2ను త్వరగా పూర్తి చేయాలని తావత్రయం పడుతున్న తీరు నియోజకవర్గ ప్రజలపై సవితితల్లి ప్రేమ కురిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టిజెఎస్ రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు, ఉమ్మడి ఖమ్మంజిల్లా యువజన విభాగం కన్వీనర్ భట్టు రవీంద్రనాయక్, రఘునాధపాలెం మండల కన్వీనర్ ఉన్నాం సతీష్‌కుమార్, మండల కన్వీనర్ ఎడ్ల రాజేందర్, తదితరులున్నారు.

# కన్నుల పండువగా గోదాదేవికి భక్తిశ్రద్దలతో సామూహిక కుంకుమ పూజలు

గార్ల, డిసెంబర్27 (ప్రభాతవార్త:

జిల్లాలోనే పేరుగాంచిన మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రీగోదాదేవి, లక్ష్మీఅమ్మవారలకు సామూహికంగా మహిళలు, భక్తులు భక్తిశ్రద్దలతో లక్ష్మీకుంకుమ పూజలు కన్నుల పండువగా జరిపించారు. ధనుర్మాసోత్స వాలలో భాగ ంగా 2వ, శుక్రవారం శ్రీగోదాదేవి, లక్ష్మీ అమ్మవారలకు ప్రతియేటా భక్తిశ్రద్దలతో కుంకుమ పూజలు నిర్వహించడం ఆనవాయితీ, అందులో భాగంగా శుక్రవారం వంశపారంపర్య ఆలయ అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చారీలు ముందుగా అమ్మవారికి మంత్రోత్స రణాల నడుమ పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేకాలు చేయడం జరిగింది. మండల కేంద్రంలోని ప్రముఖులు భక్తులు కర్లపాటి వెంకటేశ్వర్లు దంపతులు అమ్మవారలకు పట్టువస్త్రాలు సమిర్పించగా, పూలమాలలతో



వైభవంగా శ్రీగోదాదేవి అమ్మవారిని అలంకరించి పూజా మండపంలోకి వేదమంత్రాల మంత్రోత్స రణాలతో వేంచేపుచేసినారు. అత్యధికంగా పాల్గొన్న మహిళా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సామూహిక లక్ష్మీ సహస్రనామ, లక్ష్మీ అష్టోత్తర, గోదాఅష్టోత్తర,లతో భక్తిపరవశంతో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్మరించిన అమ్మవారి నామస్మరణాలతో ఆలయం మారుమోగింది. అనంతరం అమ్మవారికి మంగళహారతులు అందించి, మండల కేంద్రంలోని భక్తులు చందానగేష్ గుప్తా దంపతులు అందించిన పులిహోర, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈనెల28న శనివారం స్థానిక పుట్టకోట రామచంద్రస్వామి ఆలయంలో శనిత్రయోదశి సందర్భంగా శనిపూజలు, శనిఅభిషేకాలు ఉదయం గం.8:30ల నుండి 12గంల వరకు నిర్వహించబడునని బక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మహిళా భక్తులు చందా సాహజతి, గడ్డిపాటి మాధవి, మండా చైతన్య, కలకోట వాణి, పుల్లఖండం ఉమా, పార్వతి, అత్తులూరి రమాదేవి, పద్మావతి, మాణిక్యమ్మ, కంఠంలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులు శక్తికి మించిన వైద్యం చేయొద్దు

*శాయంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

గ్రామాలలో పనిచేస్తున్న ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు శక్తికి మించి వైద్యం చేయకూడదని ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కర్రు సంపత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్వికేకే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ వైద్యులు శక్తికి మించిన వైద్యం చేయకూడదని సూచించారు. కొందరు డాక్టర్ల పేర్లు పెట్టుకుని క్లినిక్ లని బోర్డులను పెట్టుకుని వైద్యం చేస్తున్నారన్నారు. అలాంటివారు బోర్డులను తొలగించి ప్రథమ చికిత్స పేరుతోనే బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. ఆర్ఎంపీల క్లినిక్ లపై ఐఎంఎ, నేషనల్ కౌన్సిల్ సభ్యుల పేరుతో దాడులు నిర్వహిస్తూ మా పొట్ట పొట్ట వద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ



అందించి ఆదుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం శివుడు, పైడిపాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆగస్టిన్, కోశాధికారి కడివెండి రమేష్, కరిమిళ్ళ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు కానుగుల నాగరాజు, కార్యదర్శి అబ్బు జయపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి శీను, సీనియర్ వైద్యులు హింగే భాస్కర్, రమేష్, అక్రమ్, రంగు శ్రీధర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రశిక్ష సమ్మె శిబిరాల వద్ద మాజి పిఎం కి ఘన నివాలి మరియు మోన దీక్ష

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) డిసెంబర్ 26:*

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పరమపవదించిన కారణంగా ఆయన చిత్రపటానికి పూలమాలతో, పూలతో ఘన నివాళి ఆర్పించి మోనదీక్షను చేసి దేశానికి ఆయన చేసిన సేవలని కొనియాడారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 22 రోజులుగా సమ్మెను కొనసాగిస్తూ తమ డిమాండ్ అయిన సమగ్ర శిక్షను విద్యాశాఖలో విలీనం చేసి తక్షణమే తమ సర్వీస్ ను రెగ్యులరైజ్ చేయాలని అప్పటివరకు పే స్కేల్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు షఫీ మరియు శ్రీధర్, అలాగే కాంట్రాక్టు ఉద్యోగులు మొగిలిచర్ల శ్రీనివాస్, రఘు, జ్యోతి, మనోజ శ్రీనివాస్, స్వాతి, హిమసాగర్, రాజ్ కుమార్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మెల్యే కడియం కు వినతి

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) డిసెంబర్ 27 :*

జిల్లా కేంద్రం హన్మకొండలోని మాజీ మంత్రి కడియం శ్రీహరి( ప్రస్తుత స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ శాసనసభ్యులు) కి తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తన నివాసంలో కలిసి తమ సర్వీస్ క్రమబద్ధీకరించాలని, తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక ఇబ్బంది పడుతున్నామని, తమ పిల్లలకు ఉన్నత విద్య అందించలేక ఇబ్బంది పడుతున్నామన్నారు.పాఠశాల విద్యాశాఖలో విద్యాభివృద్ధి కృషి చేస్తున్న తొమ్మిది విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండ జిల్లాలో 413 మంది మరియు వరంగల్ జిల్లాలో 478 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో



పనిచేస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల పేద పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని అప్పటివరకు తక్షణమే పేస్కేల్ అమలు చేసే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని విన్నవించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించారు. ఇట్టి కార్యక్రమంలో కేజిబివి వేలేరు ఎస్ ఓ శ్రవంతి, ముప్పారం మాధవి , ఉద్యోగులు సునీత, ఊర్మిళ, తిరుమల, సుమలత, స్వాతి, తదితర కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి శ్రద్ధాంజలి ఘటించిన నాయిని

*డిసెంబర్ 27, ప్రభాతవార్త బాలసముద్రం*

:భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న మృతి చెందడం జరిగింది. అయన మృతికి సంతాపంగా ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమషాలు మోనం పాటించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.. మన్మోహన్ సింగ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ



సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమలో మాజీ ఏం.ఎల్.సి. పుల్లా పద్మావతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, . కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పో రేటర్ ఏ. నాగరాజు. బుద్ధా జగన్, నాయకులు కూర వెంకట్, నాయిని లక్ష్మా రెడ్డి, మొహమ్మద్ అంకుష్, చక్రాల రఘు, డాక్టర్ పులి అనిల్ కుమార్ యాదవ్,, కట్టా రఘుపాల్ రెడ్డి మొహమ్మద్ జాఫర్, గుంటి స్వప్న, మొహమ్మద్ అజ్గర్, పా లడుగుల ఆంజనేయులు, టి. మనోహర్, బి. శ్రీధర్ యాదవ్, క్రాంతి భరత్, షేక్ అహ్మద్, దండ్రే రమేష్, ఏదులాపురం లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## 57వ రాష్ట్రస్థాయి సీనియర్స్ కోకో ఛాంపియన్ షిప్ కు 10 లక్షల చెక్కును అందజేసిన ఆయిల్ సీడ్ చైర్మన్ జంగా రాఘవరెడి

*డిసెంబర్ 27, ప్రభాతవార్త బాలసముద్రం*

:గీసుకొండలో 57వ రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖోఖో ఛాంపియన్ షిప్ కు మ్యాట్ కొనడానికి రూ10లక్షల రూపాయల చెక్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారి చేతుల మీదగా ఆయిల్ సీడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అందజేశారు. వచ్చే నెల 8వ తేది నుంచి 11వ తేది వరకు గీసుకొండ హైస్కూల్ లో జరుగనున్న 57వ రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖోఖో ఛాంపియన్ షిప్ నిర్వహణకై, కొత్త మ్యాట్ కొనడానికి 10 లక్షల రూపాయల చెక్కును తెలంగాణ ఆయిల్ సీడ్స్ చైర్మన్ మరియు తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి గారు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారి చేతుల మీదుగా వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ తోట శ్యాంప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మానుపాటి రమణ మరియు సీనియర్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోట రాంబాబు గార్లకు అందించారు.

ఈసందర్భంగా టోర్నమెంట్ కు మ్యాట్ కొనడానికి 10 లక్షల రూపాయల చెక్కు అందించిన జంగా రాఘవ రెడ్డి గారికి తమ ఖో ఖో అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వరంగల్ జిల్లా కో కో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మానుపాటి రమణ ఒక ప్రకటనలో తెలియజేశారు.






## కేయూ ఆల్ఇండియా పురుషుల బాక్సింగ్‌జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 27 ప్రభాతవార్త :*



భటిండాలోని గురుకాశి యూనివర్సిటీలో జరుగు అల్ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ (పురుషుల) టోర్నమెంట్‌లో పాల్గొను విశ్వవిద్యాలయ టీంను ఎంపిక చేసినట్టు విశ్వవిద్యాలయ క్రీడాకార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా క్రీడాకారులకు ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య పి మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

## ఎస్సై నీ మర్యాదపూర్వకంగా కలిసిన తహరాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆర్.సదయ్య.

*శాయంపేట, డిసెంబర్ 27,ప్రభాతవార్త*



:శాయంపేట ఎస్సైగా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించన జక్కుల పరమేష్ ను గురువారం తహారాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రేణికుంట్ల సదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండలం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో తహారాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ నిమ్మల రమేష్, తక్కల్ల సాంబయ్య,చందనాల సునీల్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్ముల మల్లికార్జున్,కొమ్ముల పరమేశ్వర్ పాల్గొన్నారు.

## రేవంతన్న అజం జాయ్ భూములను రక్షించండి

*డిసెంబర్ 27, ప్రభాతవార్త బాలసముద్రం*

:వరంగల్ నగరం నడి బొడ్డున గల ఆజాంజాహి వస్త్రపరిశ్రమకు చెందిన భూములపై ప్రభుత్వం తక్షణమే జ్యుడిషల్ విచారణ జరిపి తెలంగాణకు తలమాణికమైన అజామ్ జాహి భూములను పరిరక్షించాలని ఆ భూములను ప్రజా ప్రయోజనాలకు ఉప యోగించాలని అదే విదంగా అజామ్ జాహి మిల్లు కార్మికుల ఉద్యోగాలను కాపాడు తానని ఎన్నో రాజకీయ పార్టీల నాయకులు కార్మికులను ఉద్యమాల పేరు మీద నమ్మించి నాయకులయినారే తప్ప కార్మికులకు చేసింది ఏమి లేక పోగా మీల్లును ముసివేసి కార్మికులను రోడ్డు మీద వేసిన సంగతి కార్మికులు తెలంగాణ ప్రజలు మరచి పోనిది. తెలంగాణ సాధనకై తెగించి కొట్లాడిన ఆజామ్ జాహి మిల్లు కార్మికులకు న్యాయం చేయండి. మిల్లు ముసివేతతో రోడ్డుపాలైన అజం జాహి మిల్లు కార్మికులకు మిల్లు భూములలో కొంత స్థలాన్ని పునరావాసం కోసం ఇంటి స్టాలలకు, కేటాయించాలని గత 20 సంవత్సరాల కింద తమ న్యాయమైన డిమాండ్లతో ఎన్నో నిరసన కార్యక్రమాలు చేశారని కార్మికులకు న్యాయం చేస్తనన్న పార్టీలు పక్కకు జరగడంతో దిక్కులేని పరిస్థితిలో తెలంగాణను నమ్ముకున్న అమాయకులైన కార్మికులు తమన్యాయ పోరాటంతో విజయం సాధించుకున్నప్పటికీ మరో సారి మోసం చేయడానికి కొందరు ప్రయత్నాలు మొదలు పెట్టారు. కావున వెంటనే గౌరవ నీయులైన రాష్ట ముఖ్యమంత్రి గారు చోరువ తీసుకుని అజంజాహి భూములపై జ్యుడిసియల్ ఎంక్వయిరీ జరిపించి న్యాయపరంగ కార్మికులకు చెందవలసిన నివాస స్థలాలను కార్మికులకు ఇప్పించి మిగత స్థలాలను ప్రజాప్రయోజనాలకు కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక తరుపున రాష్ట ముఖ్య మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలంగాణ ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి అన్నారు.

# మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాల వేసి సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

**ములుగు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న సమ్మె 18వ రోజుకు చేరుకుంది. ఈ రోజు కార్యక్రమంలో వినూత్నంగా భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు గురువారం రోజున పరమాపదించినందుకు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారు ప్రధానిగా ఉన్న కాలంలోనే విద్యాహక్కు చట్టం, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు తీసుకువచ్చి అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే నానుడితో విద్యాభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేస్తూ, మా న్యాయమైన సమస్యలు పరిష్కరించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ సర్వీసును రెగ్యులర్ చేయాలని, తమ సమస్యలు పరిష్కరించ లేనంతవి కాదని ప్రభుత్వం త్వరగా స్పందించి సమ్మె విరమింపజేసి అతి త్వరలో రానున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా పిల్లల్ని తాము సంసిద్ధుల్ని చేసే దిశగా ప్రభుత్వం త్వరగా స్పందించాలని అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా శ్రమదోపిడీకి గురౌతున్నది మా ఉద్యోగులేనని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి



సమాన వేతనం ఇవ్వాలని వారు కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, మొదటి పీఆర్సీ సిఫారసు మేరకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, న్యాయమైన సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా, తాము 18 రోజులుగా సమ్మె చేస్తున్నా ఏమాత్రం పట్టించుకోవటం లేదని ఆవేదన చెందుతున్నారు. ఆ క్రమంలోనే ఉద్యోగులు స్వచ్ఛందంగా నిరవధిక సమ్మెకు దిగారని, కెజిబివి పాఠశాలల్లో పిల్లలకు విద్యాబోధన కుంటుపడింది సోమవారం నుండి సమ్మెను ఉధృతం చేస్తామని వారు ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిఆర్టియు సంఘ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వేం యాకూబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, రాష్ట్ర అసోసియేట్ సభ్యులు రాజు, ములుగు మండల అధ్యక్షులు ముకుందారెడ్డి, కార్యదర్శి శివప్రసాద్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, కార్యదర్శి శ్రీహరి, నల్లబెల్లి మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, యుటీఎఫ్ సంఘ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవారెడ్డి, ములుగు మండల అధ్యక్షులు వెంకటస్వామి, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ న్యాయవాది డాక్టర్ వెంకట రాజయ్యలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి సోమిడి కరుణా కర్, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులు చిరంజీవి, దేవేందర్, ప్రవీణ్, ప్రతిభ, నాగ లక్ష్మి, నాగలక్ష్మి, హరిత, అశ్విని, కవిత, రాధిక, జ్యోతి, గంగా, శ్రీదేవి, భారతి, అనిత, సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

# బదిలీలు పదోన్నతులు వెబ్ ఆప్షన్ ద్వారానే జరిగాయి

***ములుగు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :*** ఈ విషయంలో, అన్ని బదిలీలు పదోన్నతులు వెబ్ ఆపరేషన్ల ద్వారా జరిగాయి కమిషనర్ గిరిజన సంక్షేమ కార్యాలయంలో కేంద్రీకృతమై ఉన్నాయి ప్రస్తుతం ఉన్న ఖాళీలపై 70 పదోన్నతులు కల్పించడంపై తదుపరి ఉపాధ్యాయులు ఆందోళనకు దిగారు, ఈ విషయంలో, తదుపరి చర్యలు తీసుకోవడానికి కమిషనర్ గిరిజన సంక్షేమ కార్యాలయం నుండి వివరణ కోరారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల నియామకాలకు సంబంధించి ప్రధాన కార్యాలయం మార్గదర్శకాలుగా మాత్రమే తీసుకోబడుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న సమస్యలపై డిప్యూటీ డైరెక్టర్ చక్కగా స్పందిస్తూ చాలా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించారు మరియు ।గిదీతి గా మేము పెండింగ్ సమస్యలపై దృష్టి పెట్టడానికి ప్రయత్నిస్తున్నాము మరియు మిగిలినవి కూడా రాబోయే వారాల్లో క్రమబద్ధీకరించ బడతాయి. పెండింగ్‌లో ఉన్న మరిన్ని సమస్యలను మా దృష్టికి తీసుకురావడానికి ప్రోత్సహించడం మంచిది, ఈ క్రింది విధంగా పరిష్క రించడానికి ప్రయత్నిస్తాము 1. మహబూబాబాద్ జిల్లా సూపర్‌న్యూ మరరీ పోస్టులు 2. భూపాలపల్లి ములుగు తివిలీ ఖాళీలు. 3. కంటింజెంట్ మరియు రోజువారీ వేతన ప్రాతిపదికన పనిచేసే ఉద్యోగులకు నల్గొండ లైన్‌లో కనీస సమయ ప్రమాణం 4. పెండింగ్‌లో ఉన్న చాలా మంది అభ్యర్థులకు ఏజెన్సీ సర్టిఫికెట్ల జారీ. 5. శిలీబీ వీళీ వేతనాలు క్రమం తప్పకుండా విడుదల చేయ బడుతున్నాయి 6. స్టిచింగ్ ఛార్జీలు విడుదల చేయబడుతున్నాయి. 7. తిరిది ఛార్జీలు మరియు గౌరవ వేతనం సమస్యలు పరిష్కరించబడ్డాయి. 8. ములుగు మరియు భూపాలపల్లిలోని అన్ని తిబీళీ మరియు శిలీబీలలో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. 9. నవంబర్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్. 10. భూపాల పల్లిలో సీనియర్ ఉపాధ్యాయునితో పదోన్నతుల సమస్య కూడా ప్రొసీడింగ్స్ ఇవ్వ బడింది. గత సంవత్సరం, గిరిజన సంక్షేమ ఉద్యోగుల కృషి ద్వారా మంచి ఎస్ఎస్‌సి ఫలితాలు సాధించాము, నాణ్యమైన విద్యను కొనసాగించ డానికి సౌకర్యాలు కల్పించడం ద్వారా పాఠశాలల పటిష్టతను, విద్యార్థుల నమోదును మెరుగు పరచడానికి మనమందరం ప్రయత్ని స్తున్నాము. గిరిజన సంక్షేమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో తక్షణ మరమ్మతులు మరియు కనీస సౌకర్యాలు కల్పించడం కోసం, ఖాళీలను గుర్తించడానికి పాఠశాల లను సందర్శించడానికి ।గిదీతి అధికారులను ఆదేశించ`దమైనది దీని ప్రకారం ములుగు, భూపాల పల్లి పాఠశాలలకు, హాస్టళ్లకు అత్యవసర మరమ్మతులు, కిచెన్‌షెడ్, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, విద్యుద్దీకరణ, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ తదితర పనుల కోసం ఐటీడీఏ అధికారుల సూచన మేరకు రూ.1కోటి 77లక్షలు మంజూరు చేసింది. పాఠశాలలకు మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు, వైద్య శిబిరాలు నిర్వహించే టప్పుడు మరియు సంబంధిత పాఠశాలలు మరియు హాస్టళ్లలో విద్యార్థులకు చికిత్స చేయుటకు ళితీళీరీ వైద్య బృందాలను నియమించ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంట న్నాము పైన పేర్కొన్న వాటికి అదనంగా ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు రావాలని అన్ని గిరిజన సంఘాలను అభ్యర్థించడ మైనది మరియు భవిష్యత్తులో సమస్యలను పరిష్కరించేందుకు ।గిదీతి ప్రయత్నిస్తుంది.

# ములుగు వార్త

## దీక్ష శిబిరానికి పిఆర్టియు మద్దతు

**ములుగు, డిసెంబర్ 27, ప్రభావతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో విద్యాశాఖకు అనుబంధంగా ఉన్న సమగ్ర శిక్షాలో పని చేస్తున్న ఉద్యోగస్తులు ఈరోజు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పిఆర్టియు టీఎస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారు దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతును ప్రకటించడం జరిగింది ఈరోజు ములుగు జిల్లా కేంద్రం యందు 18వ రోజు నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా భారతదేశం 13వ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మౌనవ్రతం పాటిస్తూ నివాళులర్పించం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు సర్వోతోముఖాభివృద్ధి చెందడానికి క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగస్తులను తక్షణమే పే స్కేల్ ఇచ్చి రెగ్యులర్ చేయాలని తెలిపారు. అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి సర్వ శిక్ష లో పనిచేస్తున్న మరియు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్య బోధనలు చేస్తున్న ఉద్యోగస్తులు సమస్యను ముఖ్యమంత్రి గారికి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించ డానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్స్. సమగ్ర శిక్షా ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసే విధంగా మరియు టైం స్కేలు తక్షణమే అమలు చేసి, రీఎంగెజ్ విధానాన్ని అమలు పరిచే విధంగా మరియుప్రతి ఉద్యోగికి జీవిత భీమా 20 లక్షలు, ఆరోగ్య భీమా లక్షలు వర్తింపజేయాలనిశిగ। లకు, సమగ్ర శిక్షా ఉద్యోగుల వలె 12 నెలల వేతనాలు మంజూరు అయ్యే విధంగా మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మరణించిన సమగ్ర శిక్షా ఉద్యోగుల కుటుంబాలకు 20లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి. అనేటువంటి తదితర అంశాలను పరిష్క రించడం గాను శక్తివంతుల లేకుండా కృషి చేస్తానని తప్పకుండా ముఖ్య మంత్రి గారి కి నివేదించి తీరుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ యాకూబ్ రెడ్డి గారు ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం గారు హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ మందల తిరుపతి రెడ్డి గారు ప్రధాన కార్యదర్శి శ్రీ ఫలిత శ్రీహరి గారు ములుగు మండల అధ్యక్షులు శ్రీ సానికోము ముకుంద రెడ్డి గారు ప్రధాన కార్యదర్శి శ్రీ గౌరిశెట్టి శివప్రసాద్ గారు నల్లబెల్లి మండల అధ్యక్షులు శ్రీ లక్కిరెడ్డి మహేందర్ రెడ్డి గారు జిల్లా బాధ్యులు శ్రీ అంగోత్ రాజుగారు జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు ఏ ప్రమీల గారు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ జి మల్లయ్య గారుత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కుంటుపడుతున్న ఏజెన్సీ విద్య

### జెన్సీ విద్యావ్యవస్థ నిర్వీర్యం చేస్తున్న ఐటీడీఏ అధికారులు

### ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించాలి.

### పూనెం సాయి డిమాండ్

వాజేడు ప్రభాతవార్త ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనమైందని.ఆదివాసి గ్రామాల్లో విద్య వ్యవస్థ మరింతగా దిగజారిపోయినట్లు పూనెం సాయి ఆరోపించారు.వాజేడు మండల కేంద్రములో గొండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కారం ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి హాజరై మాట్లాడుతూ.ఏజెన్సీ విద్య వైఫల్యం జరుగుతుందని, ఐటీడీఏ అధికారులకు ఎన్నో దరఖాస్తులు అందించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం చేకూరలేదన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి విద్య అభివృద్ధి కోసం నిధులు ఎన్నో వస్తున్నప్పటికీ,రాష్ట్రంలో వివిధ ఆదివాసి గ్రామాల్లో విద్యాభివృద్ధి కనీసం నిధులు కూడా మంజూరు చేయకపోవడం దారుణమని ఆయన అన్నారు,బడ్జెట్లో గిరిజన ప్రాంతాలకు ఎన్నో కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ అభివృద్ధి నిధులు మాత్రం శూన్యంగానే ఉన్నాయని ఆయన అన్నారు.కోట్ల రూపాయలు వ్యయం చేసినప్పటికీ ఎందుకు ఏజెన్సీ విద్య అభివృద్ధి సాధించడం లేదో అర్థం కావడం లేదన్నారు,ఏజెన్సీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారు తప్ప ,ఆదివాసి విద్యార్థులు లక్ష్యాలను మాత్రం సాధించడం లేదని,ఆదివాసి విద్యార్థుల్లో నైపుణ్యం కనీసం కూడా పెరగడం లేదన్నారు,ఏజెన్సీ ప్రాంతంలోని విద్య రోజుకి అంతరించిపోతుందని అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా మౌనం పటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసి విద్యార్థులకి విద్య అందని ద్రాక్ష పండు వలె తయారవుతుందని ఆయన అన్నారు.ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా పరిధిలోని మండలంలో విద్య వ్యవస్థ పూర్తిగా కుంటూ పడడంతో ఆదివాసి సమాజం విద్యకు పూర్తిగా దూరమైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఏజెన్సీ ప్రాంతాలలో విద్య నియామకాలు ఐటీడీఏ ద్వారా జరగాలని,సిఆర్టిలగా మొదటి ప్రాధాన్యత ఆదివాసులకు ఇవ్వాలని ప్రభుత్వాడిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదివి ఎంతోమంది యువతీ యువకులు ఉన్నారని వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ఆదివాసియులకి ఒక ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా నియమితులు కాలేదని దీని కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వాలు చేసే మొండి వైఖరి అని ఆయన అన్నారు.ఆదివాసులు విద్యకి దూరమవుతున్నారంటే ఇది కేవలం ప్రభుత్వ అధికారుల తప్పిదమని ఆయన అన్నారు.ఆదివాసి గ్రామాలలో ఐటీడీఏ అధికారి పాఠశాలలో పర్యటించకపోవడం ఇది చాలా విడ్డూరమని, ఇలా ఉంటే ఆదివాసి విద్యార్థులు విద్యారంగంలో ఎలా?ముందుకు సాగుతారని ఆయన అన్నారు.గతంలో విద్య వ్యవస్థ నియామకాలు జరగడం అది చాలా దుర్మార్గం అని జిల్లా విద్యాధికారి డిడి పోచం చాలా తప్పిదాలు చేశారని ఆయన వల్లే ఈరోజు ఆదివాసి గ్రామాల్లో సరైన విద్యా విద్య అందటం లేదని,ఒక స్కూల్కు వచ్చేసి ఒక్కరే ఉపాధ్యాయులు ఉంటున్నారని దీనివల్ల ఆదివాసి పిల్లలు సరైన విద్యని అందుకోలేకపోతున్నారని ఆయన అన్నారు,వెంటనే జిల్లా విద్యాధికారి డిడి పోశాని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ములుగు జిల్లా కలెక్టర్ ఏజన్సీ విద్యపై సమగ్ర సర్వే చేసి ఆదివాసి సమాజానికి మెరుగైన విద్య అందించాలి కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు పూనెం ప్రతాప్,కారం ఆనంద్,సతీష్ తదితరులు ఉన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు

మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి తీరని లోటు

దేశం దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడునీ కోల్పోయింది

ఆయన ఆర్థిక విధానాలు దేశంలో పేదరికాన్ని తగ్గించాయి

దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన

మన్మోహన్ సింగ్ చిరాస్మరణీయులు కాంగ్రెస్ నాయకులు



**ప్రభతవార్త. ఏటూరు నాగారం;** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రం లోని బస్టాండ్ సమీపంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించి కొన్ని నిముషాలు మోనం పాటించిన ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశంలో భారత ఆర్థిక వ్యవస్థకు తీరని లోటు, మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు దేశానికి ఆయన చేసిన సేవా రాజకీయ జీవితం వినయంతో కూ డి న నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి. 1991 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ చేసిన సేవలు దేశ చరిత్రలో స్వర్ణ యుగమే ఆయన వినయ విధేయత గల వ్యక్తి. ఆయన మాటలు గట్టిగా మాట్లాడకపోయినా మోనమే ఘనంగా పనిచేస్తుంది. ఆయన ఆలోచన లోతు దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిందన్నారు. పాఠాలు చెప్పే అధ్యాపకుడి నుంచి దేశాన్ని పాలించిన ప్రధాన మంత్రి దాకా. ప్రతి దశలో ప్రతి పనిలో ఆయన పేరు చెరగని ముద్రల నిలిచిపోయింది నేటితరం రాజకీయాల్లో రేపటి తరానికి ఆదర్శంగా విద్యావేత్త ఆర్థిక వేత్త సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందంటూ ఆయన సేవలను కొనియాడారు. మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఓ గొప్ప నాయ కున్ని కోల్పోయింది. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయనకు ఆర్థికవేత్తగా దిగారు దేశ ప్రజల జీవితాలను మెరుగు పరిచేందుకు విశేషంగా కృషి చేశారు. దూర దిష్టి కలిగిన రాజనీతిజ్ఞుడినీ దేశం కోల్పోయింది ఆర్థిక విధానాలు దేశంలో పేదరికం తగ్గించాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్స వడ్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మాజీ జెడ్పిటిసి ఎన్ కే సి గాంధీ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, వెలగంధుల మాధవ్ సలీం పా ష జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్, టౌన్ అధ్యక్షుడు ఎండీ .సులేమాన్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరి ొప్పులా శ్రీను, గంపల శివకుమార్, శివాలయం కమిటీ చైర్మన్ మడుగురి ప్రసాధ్ గీకురు భాగ్య, పోల బోయిన గోపాల్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి

..మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్.


**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 27(ప్రభాత వార్త).** ఐటీడీఏ కేంద్రంగా చేస్తున్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల నిరవధిక సమ్మెను ఉద్దేశించి మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మా టిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అజ్మీర చందూలాల్ మరియు సత్యవతి రాథోడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గిరిజన సంక్షేమ శాఖ లో కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ గా విధులు నిర్వహిస్తున్న 2000 మంది సిఆర్టి లకు నెల నెల జీతాలు వచ్చే విధంగా చేశాము. వీరికి 2014లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6000 రూపాయలు ఉన్న జీతాన్ని 14 వేల రూపాయలు పెంచటం జరిగింది మరియు 2018లో అధికారం లోకి వచ్చిన తర్వాత సత్యవతి రాథోడ్ మంత్రి



ఉండగా 14000 జీతాన్ని 22 వేలకు పెంచడం జరిగింది. ఆ తర్వాత 22,000 ఉన్న జీతాన్ని 29 వేల రూపాయల వరకు జీతాలు పెంచడం జరిగింది అదేవిధంగా కోవిడ్ పిరియడ్లో కూడా శాలరీస్ ఇవ్వడం జరిగింది, 12 నెలల వేతనం కూడా ఇప్పించడం జరిగింది. ప్రతి విద్యా సంవత్సరం జూన్ 12వ తారీకు రోజున్నే రాష్ట్రంలో ఉన్నటువంటి 2000 మంది సిఆర్టి ఉపాధ్యాయులను ఒకేసారి రెన్యువల్ చేస్తూ పాఠశాలలకు జరిగింది. ఇది వాస్తవంగా కాదా 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజన ఓట్లతో గెలిసి ఒక కీలకమైన పంచాయితీ రాజ్ శాఖలో మంత్రిగా కొన సాగుతున్న సీతక్క వారి శాఖలో పనిచేస్తున్న 92000 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యేక జీవో తీసుకొని వచ్చి వారికి నెలనెలా జీతాలు ఇస్తున్నారు మరి మీకు ఓట్లు వేసిన గిరిజన ఉపాధ్యాయుల కుటుంబాలు ఏమి పాపం చేశారు మీరే సమాధానం చెప్పాలి. ఈ వేదిక నుండి ఈ తెలంగాణ ప్రభుత్వాన్ని టిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. గత 20 సంవత్సరాలు గా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి, మినిమం టైం స్కెలు (ఎంటిఎస్) ఇవ్వాలి, ప్రతి నెల ఒకటవ తారీఖు జీతాలు ఇవ్వాలి, మహిళా సిఆర్టి ఉపాధ్యాయులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలి. రాష్ట్రంలోని 2102 మంది సిఆర్టి లకు హెల్త్ కార్డులు ఇవ్వాలనీ లేనిపక్షంలో మా పార్టీ సిఆర్టి ల తరఫున హరీష్ రావు గత అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగింది. అంతేకాకుండా ప్రత్యక్షంగా వారితో కలిసి ఉద్యమం చేయడానికి వెనకాడే ప్రసక్తి లేదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా మని అన్నారు.

# మాజీ ప్రధాని మరణం భారతదేశానికి తీరని లోటు

**గోవిందరావుపేట ప్రభాతవార్త** దేశ ఆర్థిక సంస్కర్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం తుది శ్వాస విడిచిన సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం పరిధిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నేటి నుండి వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించారు ఈ సందర్భముగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన కృషి, దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ నిలిచిపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక సూసిక్షితుడైన సైనికుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐ, ఎన్, టి,యు, సి. జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, లక్నవరం మత్స్య శాఖ చైర్మన్ పులిగుజ్జు వెంకన్న లు మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను ప్రజలకు హక్కుగా కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్ కే దక్కిందని పేర్కొన్నారు. విద్య హక్కు చట్టం,సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం, వంటి ఎన్నో చట్టాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని గుర్తు చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. 2004 లోక్ సభ ఎన్నికల్లో అటల్ బిహారీ వాజ్ పేయి నేతృత్వంలోని ఎన్డీయేపై కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత ఆయన తొలిసారిగా 2004లో భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2009 నుంచి 2014 వరకు రెండోసారి పదవిలో కొనసాగారు. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో 19911996 మధ్య మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా కూడా పనిచేశారు. పీవీ నరసింహారావును ఆర్థిక సంస్కరణల పితామహునిగా భావిస్తారు. పీవీ విధానాల అమలులో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. భారత్కు 13వ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన అనేక బాధ్యతాయుతమైన పదవులు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తేల హరి ప్రసాద్ జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పేండం శ్రీకాంత్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, సూరపునేని సాయి కుమార్, జంపాల చంద్రశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి గనపాక సుధాకర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య రాజు నాయక్,బద్దం లింగా రెడ్డి, మిరియాల యాదగిరి రెడ్డి, పంగ శ్రీను,కాడబోయిన రవి, పగిడిదల సాంబయ్య, తిక్క దుర్గారావు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

# బీమ్ రావ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు చిత్ర పటాలు పెట్టాలి

*మంగపేట డిసెంబర్27, ప్రభాతవార్త .*



మంగపేట మండలం లో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మండల నాయకులు ఇసంపెల్లి సురేందర్ మాదిగ అనుబంధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంకి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా, బీమ్ రావ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ చిత్ర పట్టాలు ప్రతి ప్రభుత్వ ఆఫీస్ లలో ప్రవేట్ విద్య సంస్థలలో పెట్టాలలి ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ కులాల ప్రజలకు రాజ్యాంగం వలనే ఓటు హక్కు నుండి మొదలు కొని విద్య ఉద్యోగం అవకాశాలు అందుతున్నవి ఇలాంటి మహనీయుల చిత్ర పటాలు ఆఫీస్ లలో లేక పోవడం చాలా బాధాకరం డా, బీమ్ రావ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ చిత్ర పటాలు పెట్టాలి లేని పక్షంలో వారిని ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని ఈ రోజు ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ స్వందించి ప్రతి ఆఫీస్ లలో బీమ్ రావ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ చిత్ర పటాలు పెట్టాలి అదే విదంగా ప్రతి ప్రభుత్వ ఆఫీసులలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు జయంతి వర్ధంతిలు ఘనంగా చేయాలి అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు జయంతులకు వర్ధంతులకు ప్రభుత్వం ప్రత్యక బడ్జెట్ విడుదల చేయాలనీ ఈ రోజు ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమం లో పాలుగోన్నారు లంజపెల్లి సారయ్య మాదిగ తిప్పని సత్యం దాసరి లక్ష్మీనారాయణ లంజపెల్లి నాగయ్య దాసరి శ్యాంబాబు మాస్కపెల్లి సత్యనారాయణ లంజపెల్లి ఆదినారాయణ బోడ నారాయణ బొల్లె నర్సింహారావు లంజపెల్లి సమ్మయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గద్దెలపై పటిష్ట నిఘానేత్రం

కదిలిన పోలీసు,

ఎండోమెంట్ అధికారులు

గద్దెలపై సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన వైనం

..చోరికిపాల్పడిన దుండగుల కోసం గాలింపు

..ఎంటోమెంట్ ద్వార పటిష్ట మైన నిఘు

**తాడ్వాయిప్రభాతవార్త(డిశంబర్ 27)** మేడారంలో భక్తులకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఎండోమెంట్ అధికారులు, ఇటుపోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్న ఎండోమెంట్ అధికారులు తెలిపారు. మేడారం,,,,పోటేత్తినజనం ,,చోరికిపాల్పడిన దుండగులు అనెకథనాలు శుక్రవారం వార్తదినపత్రికలో ప్రచురితం అయ్యాయి. ఈక్రమంలొ ఎండోమెంట్ పైఅదికారులు సిబ్బంది ద్వార చర్యలుచేపట్టినట్లు తెల్సింది గద్దెలపై సిసికెమెరాలు పనిచేయడంలేదు ఇదేఅదునుగ దొంగలుచోరిలకు పాల్పడ్డారని విలేకర్లకు భక్తులు మోర పెర పెట్టుకున్నారు .ఎండోమెంట్ అధికారులు భక్తులరద్దీలేకుండా సులువుగ దేవతలదర్సనం అయ్యేవిధంగా చేశారు. మినిజాతర సమీపించింది. భక్తులువేలసంఖ్యను దాటారు. నాలుగుఏరియలలో పోలీసు నిఘాఏర్పాటుచేస్తెనె దొంగలబెడదలేకుండా ఉంటుంది. మేడారంలొ పోలీసుష్టేషన్ ఉన్నప్పటికి అదనపు బలగాలులేరు. దీంతొ పోలీసుల భద్రతలేకనె దొంగలభయం పెరిగిందంటున్నారు.భయం నీడలొ భక్తులుదేవతలను దర్సనం చేసుకోవల్సి వస్తుంది.ఎండొమెంట్ అధికారులు జాగ్రత్తలుచేపట్టారు. గద్దెలవెనుక బాగంలోని ఎండొమెంట్ గదిలొ నిఘునేత్రం సి సి కెమెరా ప్రతిబింభం కనిపించేవిధంగా కంప్యూటర్ కుఅనుసందానం చేశారు దీనిద్వార గద్దెలపై ఏం జరుగుతుందొ కనిపెట్టవచ్చును. మేడారం ఈ వో రజేందర్ ఆదేశాలమేరకు కిందిస్తాయి సిబ్బంది క్రాంతి కుమారం, రాజేశ్వరరావు, మధుకర్,,రఘుపతి సంపత్ కుమార్ రోజంతా శ్రమతీసుకుని గద్దెలపై సిసికెమెరాలను ఏర్పాటు చేశారు. పోలీసులనలహమేరకు పనులుచేపట్టారు. భక్తుల్లోఅభద్రతాబావం పోయెవిధంగ ముందడుగు వేసి గద్దెలవద్ద పరశీలనచేస్తున్నారు.

# సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చొరవచూపాలి

**- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి వినతి**

దేవరుప్పుల, డిసెంబరు 27 ప్రభాతవార్త : దేవరుప్పల మండల కేంద్రంలోని జనగామ – సూర్యాపేట జాతీయరహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషిచేయాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవరుప్పుల మండలకేంద్రంలోని నేషనల్ హైవేపై సెంట్రల్ లైటింగ్ పనిచేయడం లేదని, సెంట్రల్ లైటింగ్ లేకపోవడంవల్ల రాత్రి సమయంలో వచ్చే వాహనదారులు, కాలినడకనపోయే పాదచారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని,



వీలైనంత త్వరగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలో లైటింగ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, పాలకుర్తి సోషల్ మీడియా లోడంగి అశోక్ యాదవ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్, తోటకూరి సంతోష్, కారుపోతుల విజయ్, ఆకులసంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం



## మన్మోహన్‌సింగ్ మృతిపట్ల ఘన నివాళులు

జనగామ టౌన్, డిసెంబరు 27 ప్రభాతవార్త :



మాజీ ప్రధానమంత్రి డా.మన్మోహన్‌సింగ్ మృతిపట్ల జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మాజీప్రధాని, ఆర్థిక వేత్త డా.మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి జనగామ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరిప్రతాప్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహోన్నతనాయకుడు మన్మోహన్ సింగ్ అని, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండలఅధ్యక్షులు, కౌన్సిలర్ లు, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడివడిగా అడుగులు వేస్తున్న టీడీపీ సభ్యత్వ నమోదు

రఘునాథపల్లి, డిసెంబరు27 ప్రభాతవార్త :




టిడిపి పార్టీకి పూర్వవైభవం తీసుకురావడం కొరకు వడివడిగా అడుగులు వేస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రఘునాథపల్లి మండలంలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు టిడిపి మండలపార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు)అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో టిడిపిపార్టీ మండలాధ్యక్షుడు రామచంద్రయ్య (చంద్రబాబు) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 1982లో స్థాపించిన టిడిపి పార్టీ అనతి కాలంలోనే తెలుగు ప్రజల మన్ననలు పొంది పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టి పేదప్రజల కొరకు రూపాయికి కిలో బియ్యం, పేదలు ఉండటానికి పక్కాఇల్లు, మహిళ సాధికారత పేరుతో మహిళలకు సమాన హక్కులు కల్పించుట, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభివృద్ధి, విద్యా, వైద్యం, టెక్నాలజీకి పెద్దపీటవేసి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా మార్చింది టిడిపి పార్టీ హయాంలోనే అని అయన గుర్తు చేశారు. ప్రజల కొరకు పరితపించే టిడిపిపార్టీలో చేరడానికి అత్యధికంగా యువత ముందుకు వస్తున్నట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ రాష్ట్ర నాయకుడు ఎర్ర మల్లేష్, మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జహంగీర్, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మగోని నరసయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, జిల్లా నాయకులు బస్వాటి కొమరాజి, బస్వాటి తానాజీ, అద్దూరి శ్రీనివాస్, గండికోట యాదగిరి, మధుసూదన్, ఉపేందర్, యాదగిరి, టీడీపీ మండలనాయకులు లక్ష్మీనారాయణ, మల్లేష్, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీమంత్రి ఎర్రబెల్లి పరామర్శ

దేవరుప్పుల, డిసెంబరు 27 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామ పార్టీ సినియార్ నాయకుడు చిలుకాని శ్రీను కుమారుడు మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించి ఓదార్చి బాధిత కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మాజీ ఎంపీపీలు బస్వ సావిత్రి మల్లేష్, కొల్లూరు సోమన్న, పార్టీ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్, ఏల సోమసుందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్‌నాయకులు

రఘునాథపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త : రఘునాథపల్లి మండల కేంద్రంలో స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్ ఆధ్వర్యంలో మాజీ



ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణం చాలా బాధాకరం. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎటువంటి సమస్యలేకుండా నడిపిన సమర్థ నాయకుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఆయన ఆశయాలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలందరం పునరంకితమవుదాం అవుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ చీమలపాటి రవీందర్ జీ, మాజీఎంపీటీసీలు అల్లిబిల్లి కృష్ణ, బానోతు బిక్షపతినాయక్, పేర్ని రవి, మార్కెట్ డైరెక్టర్ బాషుమియా, మినుముల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు ఆరూరి శ్రీనివాస్, జరిపోతుల మహేందర్, యాదరాములు, ఎడ్ల భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కడారి రవి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్ మృతిపట్ల ఘన నివాళులు

బచ్చన్నపేట, డిసెంబరు27 ప్రభాతవార్త :



భారతదేశ మాజీ ప్రధాని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్మోహన్ సింగ్ మృతి దేశానికితీరని లోటని బచ్చన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు నూకల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించి మౌనం పాటించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసి ఆయన ఆశయాలను సాధించి ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు కోడూరి మహత్మచారి, యూత్ కాంగ్రెస్ బచ్చన్నపేట మండలఅధ్యక్షులు ఎద్దుహరీష్, చేర్యాల మార్కెట్‌కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎస్సీఎస్టీ బీసీ మైనారిటీ సెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటు

దేవరుప్పుల, డిసెంబరు 27 ప్రభాతవార్త : భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటని దేవరుప్పుల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ అన్నారు. శుక్రవారం



దేవరుప్పుల మండల కేంద్రంలోని పార్టీకార్యాలయంలో మాజీప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ మరణంతో దేశం ఓ గొప్ప నాయకుడిని కోల్పోయిందని, సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన గొప్ప ఆర్థికవేత్తగా ఎదిగి, దేశ ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి విశేష కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంచకుంటే పోరాటం తప్పదు

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

దేవరుప్పుల, డిసెంబరు 27 ప్రభాతవార్త :



కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వృద్ధులకు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ పెంచకుంటే మరోఉద్యమం తప్పదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులతో కలిసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ హయాంలో పెంచిన పెన్షన్ వస్తుందా అని ఆగడంతో దానికి ప్రజలు స్పందిస్తూ వృద్ధులు పెంచిన పింఛన్ ఇవ్వడు దేవుడెరుగు అసలు పెన్షన్ సక్రమంగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ముఖ్యంగా వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు మాట ప్రకారం పెన్షన్‌పెంచి అందించాలని కోరారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాఉద్యమం మరోసారి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకులు పల్లసుందర్ రాంరెడ్డి, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, మండలవర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్‌సింగ్, సీతారాంపురం గ్రామపార్టీ అధ్యక్షుడు బస్వవెంకన్న, కడవెండి గ్రామపార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మన్మోహన్ మరణం దేశానికి తీరనిలోటు

పాలకుర్తి, డిసెంబరు 27 ప్రభాతవార్త : పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహోన్నతనాయకుడు మన్మోహన్ సింగ్ అని బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండలఅధ్యక్షుడు కుమారస్వామి తెలిపారు. కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి, మండలపార్టీ ప్రధానకార్యదర్శి బైరుభార్గవ్, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి మాజీసర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మల్లయ్య, కృష్ణమూర్తి, పెనుగొండ రమేష్, ఐలేష్, గాదెపాక భాస్కర్, గాదెపాక శ్రీధర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల ఆగడాలను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

**నేరాల నియంత్రణలో పోలీసులు బాధ్యతతో వ్యవహరించాలి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

*డిసెంబర్ 27, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్.. :*

వరంగల్ కమిషనరేట్ పరిధిలో ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులతో పాటు రౌడీషీటర్ల ఆగడాలను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు,అదనపు డిసిపి,ఎసిపిలు,ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్ల వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టులు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమ్మోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొద్కలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తు చర్యల పై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులకు పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకొవాల్సి వుంటుందని ముఖ్యంగా మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని అంతేకాకుండా పోలీసులు నేర నియంత్రణలో బాధ్యతగా వ్యవహరించాలని నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసులు నమోదు చేయవద్దని, విధి నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని ప్రధానంగా ముందస్తు సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు రాజ మహేంద్రనాయక్, రవీందర్, ఏఎస్‌పి మనాన్ భట్, అదనపు డిసిపి రవితో పాటు ఎసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐలు, పాల్గొన్నారు.









## నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.శబరిష్ ఐపిఎస్.

*ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,*

శుక్రవారం ములుగు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దొంగతనాలు,ఆర్థిక నేరాలలో ఫిర్యాదు దారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని,పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలన్నారు. పిఎస్ పరిధిలోని గ్రామాలను సందర్శించాలని, గ్రామ సభలని ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు.కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా మెడికల్ క్యాంప్ నిర్వహించాలని సూచించారు. కొత్తగా సీసీటీవీలను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతన సంవత్సర వేడుకలలో ఎటువంటి అపశ్రుతులు జరగకుండా చూడాలని, అంతేకాకుండా ఎవరయినా చట్ట వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడితే తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మేడారం మిని జాతర సందర్భంగా బందోబస్త్ ఏర్పాట్లను సమీక్షించారు.మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్,ఎస్ బి ఇన్స్పెక్టర్ అజయ్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమేశ్,సిఐ పస్రా రవీందర్,సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్,సిఐ వెంకటాపురం బి.కుమార్,ఎస్ఐ ములుగు రామకృష్ణ,ఎస్సై వెంకటాపూర్ సతీష్,ఎస్సై పస్రా కమలాకర్,ఎస్సై తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి,ఎస్సై ఏటూరునాగారం తాజుద్దీన్,ఎస్సై మంగపేట సూరి,ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్,ఎస్సై వెంకటాపురం తిరుపతి,ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్,డిసిఆర్బి ఎస్సై జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# సర్వే ద్వారా సమగ్ర సమాచారం సేకరించండి నగర మేయర్ గుండు సుధారాణి

**సర్వే తీరును పరిశీలించిన మేయర్**

*డిసెంబర్ 27, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

సర్వే ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్దిదారులు ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో క్షేత్ర స్థాయి లో లబ్ధిదారుల సమాచారాన్ని సేకరించి ఆప్ ద్వారా నమోదు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. ఈ సందర్భంగా 29వ డివిజన్ గాంధీ బొమ్మ ప్రాంతం లో కొనసాగుతున్న సర్వే తీరును మేయర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో 66 డివిజన్ ల వ్యాప్తంగా కాశీబుగ్గ, ఖాజీపేట సర్కిళ్ల పరిధిలలో సర్వే నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక కోసం సూచించిన ధృవ పత్రాలను సమగ్ర పరిశీలన చేసి సంబంధిత సమాచారాన్ని ఆప్ ద్వారా ఎలాంటి పొరపాట్ల కు తావు లేకుండా ఆయా డివిజన్ల వార్డు ఆఫీసర్లు ఆర్ పి లు లబ్ధిదారుల సమాచారాన్ని నమోదు చేస్తారని, ఇందుకోసం వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించి వాస్తవ సమాచారం అందజేయాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టీఎంసీ రమేష్, ఆర్ ఐ విజయ్, సిఓ రజిత, ఆర్ పి లు షర్మిల, సునీత లక్ష్మి, అరుణ మంజుల తో పాటు స్థానిక నాయకులు ఓరుగంటి పూర్ణ రుద్ర శ్రీను, రఫిక్, బొమ్మ సురేష్ ,సౌరం బాలకృష్ణ, చంద్రగిరి రమేష్, కొలిపాక పద్మ, మాధవి, రమ తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వం సెలవు ప్రకటించినా ప్రవేటు టీచర్లతో పాఠశాలలో పనులు

**ఇబ్బందులు పడుతున్న మహిళా టీచర్లు**

*నడికూడ,ప్రభాతవార్త:*

భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణంతో రాష్ట్ర ప్రభుత్వం శక్రవారం ప్రభుత్వ,ప్రవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించింది.అయినప్పటికీ కొన్ని ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలు విధులకు హాజరు కావాలని ఆదేశించడంతో ప్రవేటు టీచర్లు ప్రవేటు పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది.విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో ప్రవేటు స్కూళ్లల్లో విద్యార్థులు లేకున్నా విదులు నిర్వహించడం పలు విమర్శలకు తావిస్తుంది.అంతే కాకుండా కొన్ని ప్రైవేటు పాఠశాలలో ప్రవేటు టీచర్లకు పని భారం ఎక్కువవుతుంది,స్కూల్ టైమింగ్స్ దాటినా మీటింగ్‌లు పెట్టడం ముఖ్యంగా మహిళా టీచర్లు రూరల్ గ్రామాల్లో నుండి స్కూల్‌కు వెళ్తున్న వారు ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబ సభ్యుల నుండి వినపడుతున్న ఆరోపణలు.

# మన్మోహన్ కు ఘన నివాళులు

*భీమదేవరపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త :*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ చిట్టంపల్లి ఐలయ్య తో పాటుకాంగ్రెస్ కార్యకర్తలు ఆసరై మన్మోహన్ చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశం గొప్ప ఆర్థికవేత్త నాయకున్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిశెట్టి కనకయ్య చంద్రశేఖర్ గుప్తా ఆదర్ రవీందర్ చింత రాజు చిదురాల స్వరూప గజ్జల రమేష్ బొక్కల స్రవంతి గాదపాక శారద పోగుల శ్రీకాంత్ చిటుకూరి అనిల్ గుడి కందుల రాజు ఘన వేణు కొమురయ్య గుళ్ల పూర్ణచందర్ ఆదరి రాజేందర్ మాడుగుల అమర్ దొండఐలయ్య మండల మహేందర్ శిఖ బాబు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# నిరంతరం ప్రజల్లో ఉండే కమ్యూనిస్టులను గెలిపించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్

*రామన్నపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

రాబోయే గ్రామపంచాయతీ,స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎంసత్తా చాటెందుకు సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలని జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో రామన్నపేట సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ త్వరలో రాబోయే గ్రామపంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిస్వార్థంగా ప్రజల కోసం నిత్యం అనేక పోరాటాలు చేస్తూ గ్రామాల్లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాలు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూ,ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటూ నికరంగా, నిజాయితీగా అనునిత్యం సేవలందిస్తున్న సిపిఎం శ్రేణులను గెలిపిస్తే గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి పథంలో ముందుకు పోతాయని అన్నారు. గ్రామాల్లో సిపిఎం అభ్యర్థుల గెలుపు కోసం గ్రామ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్,కందుల హనుమంతు,మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు,గన్నెబోయిన విజయభాస్కర్,నాగటి ఉపేందర్, ఎం డి రషీద్,వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్ ఆవనగంటి నగేష్, శాఖ కార్యదర్శిలు పులిబిక్షం, మునికుంట్ల లెనిన్,శానకొండ వెంకటేశ్వర్లు,నాగటి అంజయ్య, నోముల రమేష్,కూనూరు మల్లేశం, గుండాల ప్రసాద్,కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు

*వలిగొండ డిసెంబర్ 27 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ ప్రధానిగా మనోహన్ సింగ్ ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకురావడం జరిగిందని,ఆయన హయాంలోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని, సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. భారతదేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు ఆయన శ్రీకారం చుట్టారని,గొప్ప ఆర్థికవేత్త, రాజనీతిపరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, కుంభం వెంకట్ పాపిరెడ్డి, కంకల కిష్టయ్య, పబ్బు ఉపేందర్ బోస్, బత్తిని సహదేవ్, బత్తిని లింగయ్య, చెరుకు.శివయ్య, గుండు దానయ్య, కొండూరు భాస్కర్, కాసుల వెంకటేశం, రేఖల ప్రభాకర్, పులిపలుపుల రాములు, బత్తిని పాండు, ఈతప రాములు, రావమల్ల తిరుపతయ్య, ఎల్లంకి రాజు, బత్తిని వరుణ్, బుగ్గ ఉదయ్, మైసొల్ల ప్రవీణ్, బత్తిని అరుణ్, అప్పిశెట్టి నరేందర్, కీర్తి రమేష్, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

*భువనగిరి రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన మాపురం సత్తయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా"ర్యాకల శ్రీనివాస్ తన వంతు సహాయంగా మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి సొంత ఇల్లు లేకపోవడం బాధాకరమైన విషయమని, ప్రభుత్వం స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి బొమ్మరపు బాలరాజు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్ కే షరీఫ్, గంజి సందీప్ కుమార్, రాంపల్లి అనిల్, మా పురం సతీష్, సంఘరాజు కొండల్ తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమ పనులను అడ్డుకున్న పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు

## పరిశ్రమ రద్దు చేస్తున్నట్లు ప్రకటించే వరకు పనులు చేయరాదు

### ఆందోళనకు దిగిన పరిరక్షణ వేదిక నాయకులు

*రామన్నపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

అదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలంలో భారీ యంత్రాలతో పనులను చేపట్టడానికి ప్రయత్నిస్తున్న సిబ్బందిని స్థానిక ప్రజలు, పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు శుక్రవారం అడ్డగించి వాహనాలను బయటకు పంపించి యంత్రాల ఎదుట నిరసన చేపడుతూ బైఠాయించారు ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జిల్లాల పెంటయ్య కోకన్వీనర్ ఎండి రెహాన్ మాట్లాడుతూ అదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ పనులను ప్రారంభిస్తే ప్రజలు తిరగబడతారని, లాజిస్టిక్ పార్కు కూడా అనుమతి తీసుకుని కట్టాలని ఎలాంటి అనుమతులు లేకుండా పనులు ప్రారంభించకూడదని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు ఆందోళనకారులకు పర్యావరణ పరిరక్షణ వేదిక సభ్యులకు వాహనాలను బయటికి పంపించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం నాయకులు బల్గూరి అంజయ్య కందుల హనుమంతు కల్లూరి నగేష్ గొరిగే సోములు ఎండి రషీద్ మునికుంట్ల లెనిన్ పులిబిక్షం చానకొండ వెంకటేశ్వర్లు బుర్ర శ్రీశైలం రేపాక లింగస్వామి మోటె నరేష్ పుట్టల ఉదయ్ కుమార్ గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి

*వలిగొండ డిసెంబర్ 27 ప్రభాతవార్త:*

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ వద్ద టోకెన్ సమ్మె నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి, రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద టోకెన్ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కార్మికులకు ఐదు లక్షల ఇన్సూ రెన్స్,జీవో 51 సవరణ, మల్టీ పర్పస్ విధానం రద్దు, జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, రెండవ పిఆర్సి లోకి కార్మికులను తీసుకోవాలని,పిఎఫ్ఐఎఫ్ అమలు చేయాలని,తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ జరుగుతుందన్నారు.అనంతరం మాజీ ప్రధానిమన్మోహన్ సింగ్ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్ మండల అధ్యక్షులు ఎల్లంకి స్వామి బందారు నరసింహా శ్రీశైలం లలిత పుష్పమ్మ పెంటమ్మ హేమలత జహంగీర్ శ్రీరాములు లక్ష్మయ్య చంద్రమ్మ భాను సుధా తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

## ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త :*

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సంతాప కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, గ్రంథాలయ చైర్మన్ అవేష్ చిస్తి హాజరై మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూరదృష్టి గల నాయకుడు, ప్రఖ్యాత ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ పురోగతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని



లోటు అని దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని సంక్షేమ పథకాలను ప్రజలకు హక్కుగా కల్పించి,విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో చట్టాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ విషాద తరుణంలో ఆయన కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో , టి పి సి సి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ , భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖబాబురావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగా కృష్ణ, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూచాలా స్వామి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చుక్క స్వామి, గుమ్మడల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగా ప్రవీణ్, అసెంబ్లీ అధ్యక్షుడు వాసుదేవ్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు గోదా చిన్న శ్రీనివాస్ గౌడ్, గోమారి ఎల్లారెడ్డి, ఆదర్శ రైతు సంఘం అధ్యక్షులు ములుగు లక్ష్మయ్య, కొత్త బాల్రాజ్, మైనారిటీ నాయకులు షేక్ షానూర్ బాబా, మొహమ్మద్ కరీం, మొహమ్మద్ హుజూర్ అహ్మద్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోగుల యాదగిరి, పెండం సుదర్శన్, శ్రీనివాస్ మెడిగే, హమాలీ సంఘం నాయకులు తుమ్మల రాజు కార్మిక నాయకులు హమాలీ సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించి సంతాప ప్రకటించారు.

# శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప మాలదారులు

*వలిగొండ డిసెంబర్ 27 ప్రభాతవార్త :*

వలిగొండ పట్టణానికి కేంద్రానికి చెందిన పలువురు అయ్యప్ప మాలదారులు 41 రోజులపాటు పాలలు మాలలు ధరించి అయ్యప్ప దీక్షలు పూర్తిచేసుకుని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎల్లంకి మురళి గురు స్వామి చే ఇరుముడిని కట్టించుకుని శబరిమలకు బయలు దేరారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మాలదారులు మాట్లాడుతూ స్వామివారి దర్శనంతో తమ జీవితం ధన్యమవుతుందని దీక్ష సమయంలో నియమ నిష్టలు పాటించామని, అయ్యప్ప స్వామి నామ జపం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని అన్నారు.



# సంస్కరణల పితమహుడు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్

**-కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి**

**తక్కళ్లపల్లి రవీందర్‌రావు**

నర్సంపేట, డిసెంబర్ 27, (ప్రభాతవార్త)

స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ భారతదేశంలో అనే ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి పితామహుడిగా పేరుపొందాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. ఆయన మృతికి శుక్రవారం సంతాపం తెలుపుతూ మాట్లాడారు. దేశానికి 17వ ప్రధాని అయిన మన్మోహన్‌సింగ్ 2004 మే 22న బాధ్యతలు స్వీకరించారన్నారు. 1991లో ఆర్థిక శాఖామంత్రిగా ఉన్న సమయంలో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టడం వలన ప్రపంచంలో భారతదేశాన్ని ముందుభాగంలో నిలిపాడన్నారు. పదేళ్లపాటు దేశాన్ని సుభిక్షింగా పాలించిన ఏకైక ప్రధాని ఆయన లేని లోటు దేశానికి బాధాకరమని అన్నారు.



**నల్లబెల్లిలో....:** ప్రపంచ ఆర్థిక పితామహుడు భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతిపట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం శ్రద్ధాంజలి ఘటించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మన్మోహన్‌సింగ్ మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి భారత దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుల్లో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ముఖ్యమైన వ్యక్తిగా పేరు గడించారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....:** దేశ మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్‌సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు ఘన నివాళ్లర్పించారు. రెండు పర్యాయాలు ప్రధానిగా ఉన్న మన్మోహన్‌సింగ్ అనారోగ్యంతో చనిపోయిన నేపథ్యంలో స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ముఖ్య గోపాల్‌నాయక్ మాట్లాడుతూ దేశం ఒక మేధావిని కోల్పోయిందనన్నారు. కాంగ్రెస్ పార్టీకే కాక దేశానికి తీరని లోటు అన్నారు. క్లిష్ట ఆర్థిక పరిస్థితుల్లో ముందుండి దేశాన్ని నడిపిన మహనేత మన్మోహన్‌సింగ్ అన్నారు. అలాంటి వ్యక్తి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్‌రెడినడ, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మార్కెట్ డైరెక్టర్ కుమారస్వామి, యువజనే కాంగ్రెస్ మండల అధనయక్షుడు బండి హరీష్, నగరామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, మాజీ ఎంపిటి దోని కమలమ్మ, కుండె కుమారస్వామి,ర చెవ్వ వెంకన్న, హంస భద్రయ్య, సమ్ములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....:** నెక్కొండ మండల కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మన్మోహన్‌సింగ్ అకాల మరణం సందర్భంగా ఏర్పాటు చేసిన మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్‌సింగ్ 1991లో తొలిసారిగా రాజ్యసభ సభ్యుడిగా పార్లమెంట్ అడుగు పెట్టి పీవీ నరసింహరావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన 1990వ దశకంలో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటి చైరనమన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కొల్లి వెంకటసుబ్బారెడినడ, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మరేబోయిన రమేష్ పాల్గొన్నారు.

**ఖానాపురంలో....:** దివంగత మాజీ ప్రధాని డా.మన్మోహన్‌సింగ్‌కి యువ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరి మోడెం ఎల్లగౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం రాత్రి 9.51 నిమి మన మాజీ ప్రధానమంత్రి ప్రపంచం మెచ్చిన ఆర్థికవేత్త, దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు మరణించడం చాలా బాధాకరమని వారికి ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఖానాపురం మండల ప్రధాన కారనయదర్శి బొల్లం హరీష్, యూత్ నాయకులు బండారి వెంకన్న, చాట్ల నాగరాజు, ఎస్‌కే పాషా, ఎస్కె అక్రం, జిలాని, జానీ, లింగన్న, కుమార్, సర్దార్, బండి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...:** దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోమ్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, సొసైటి చైర్మన్ బట్టు పైదయ్య, నాయకులు రామారావు, చుక్క రమేష్, ద్యాగం శివాజీ, రాజు పాల్గొన్నారు.

# దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టిన బిఆర్ఎస్

**-పెద్ది మాటలు నమ్మే పరిస్థితిలో నెక్కొండ ప్రజలు లేరు**

**-పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి**

నెక్కొండ, డిసెంబర్ 27, (ప్రభాతవార్త)

దొంగ హామీలతో బిఆర్ఎస్ ప్రభుత్వం గత రెండు పర్యాయాలు ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ప్రజలకు ఒరగబెట్టింది శూన్యమని నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నెక్కొండ మండల కేంద్రంలో ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీని వంద శాతం మున్సి పాలిటీగా చేసి, వచ్చే మున్సి పాలిటీ ఎన్నికల్లో పాల్గొంటామని తెలిపారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డికి మున్సి పాలిటీగా ఏర్పాటు చేయడానికి గల ప్రొసీజర్ ఏంటో కూడా తెలియకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకం ఈ పథకం కేవలం గ్రామీణ ప్రాంతాల వరకు మాత్రమే పరిమితం అనే విషయము తెలిసి కూడా ప్రజలను తప్పుదోవ పట్టించే మాటలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ముందు దొంగ జీవోలు తెచ్చి, ప్రజలను



మభ్యపెట్టి ఓట్లు వేయించుకుందామని చూసిన మీకు ప్రజలు తగిన బుద్ది చెప్పినప్పటికి మీ ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. దళిత బంధు పేరుతో కుట్టు మిషన్ల పేరుతో ఓటుకు 1500 రూపాయలు ఇచ్చి ఓటర్లను ప్రలోభ పెట్టాలని చూసిన మీకు మీ పరిపాలనపై ప్రజలకి ఎటువంటి విశ్వాసం లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పట్టం కట్టడం జరిగిందే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. సమీక్షల పేరుతో అధికారులతో ఫోటోలకు మాత్రమే పరిమితమైన మీ పరిపాలనకు అభివృద్ధే లక్ష్యంగా పని చేసే మా పరిపాలనకు చాలా తేడా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేవలం సంవత్సర కాలంలోనే ఏల్లురురంగంపేట నుండి చంద్రు గొండ క్రాస్‌రోడ్డు వరకు డబుల్ రోడ్డు పనులను 10 కోట్ల రూపాయలతో ప్రారంభమైన రోడ్డు పనులు కనిపించడం లేదన్నారు. నెక్కొండ నుండి సాయిరెడ్డిపల్లి వరకు 7 కిలో మీటర్ల రోడ్డు నాలుగున్నర కోట్ల రూపాయలతో టెండర్ కూడా పూర్తయిన విషయం తెలుసుకోవాలన్నారు. నెక్కొండ నుండి చింత నెక్కొండ క్రాస్ రోడ్డు వరకు నాలుగు లైన్ల రోడ్డు అదేవిధంగా నెక్కొండ నుండి అమీన్‌పేట వరకు నాలుగు లైన్ల రోడ్లతో డివైడర్ సెంట్రల్ లైటింగ్‌తో పనులకు సంబంధించి ప్రపోజల్ కూడా పంపడం జరిగింది. త్వరలో పనులు కూడా ప్రారంభమవుతాయని అన్నారు. నెక్కొండ నుండి ఇంటికన్నె వరకు కూడా డబుల్‌రోడ్డు పనులకు సంబంధించి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభిస్తామన్నారు. రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి, ఎండి అన్వర్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మరబోయిన రమేష్, ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, గద్దం ఆనందం, కక్కెర్ల ఐలయ్య, వెంకటేశ్వర్లు, వనం ఏకాంతం, గట్ల వరుణన, సంగాని వెంకన్న, వద్దే సంతోష్, రామారపు రాము, ముద్రబోయిన శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## మండల కాల పూజ ముగింపులో దివ్యపడిపూజ

నర్సంపేట, డిసెంబర్ 27, (ప్రభాతవార్త)



స్థానిక శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో గురువారం సాయంత్రం ఆలయ ట్రస్టు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వరనయంలో కమిటి బృందం, అర్చకులు, గురుస్వాములు పూజ నిర్వహణలో కేరళ వాస్తవ్యులు తాంత్రిక పూజల్లో నిష్ణాన్నితులు బ్రహ్మశ్రీ జి.పద్మనాభన్ నంబూద్రి పాల్గొని దివ్య పడిపూజ పుష్పాభిషేక దాతలు గొట్టపర్తి త్రివేణి రాజేందర్ దంపతుల 25వ వివాహ దినోత్సవం సందర్భంగా తడాఖా మానవ మధు విభూది ఉమాదేవి సోమశేఖర్ విభూది శైలజశివకుమార్ లింగాపురం వాస్తవునయులు దాతలుగా ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహాన్ని శిరస్సుపై ధరించి మాలదార స్వాముల భక్తుల సమూహంలో శరణు ఘోష కీర్తనలతో ఆలయంలో గాయకులు స్వామి నామస్మరణతో కిక్కిరిస పోగా దాతలు అభిషేకాలు, చేస్తూ కలుష పూజలతో జ్యోతి ప్రజ్వలన చేస్తూ పదినెట్టంబడిపై గజమాలలో మెట్టుమెట్టుకు వస్త్రాలు పుష్పాలు పండ్ల అలంకరించగా ఇరువైపులా హారతి కర్పూరజ్యోతులు దూప దీప నైవేదనయలతో గురుస్వాములు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు, మాలాదార స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

దుగ్గొండి, డిసెంబర్ 27, (ప్రభాతవార్త)

మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మహాత్మగాంధీ విగ్రహానికి మాజీ సర్పంచ్‌లు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. మండలంలోని ముద్దునూరు గ్రామంలో శుక్రవారం గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. సకాలంలో మాజీ సర్పంచ్‌లకు బిల్లులు విడుదల చేసి మాజీ సర్పంచ్‌లను ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. మహాత్మగాంధీ విగ్రహానికి శాంతియుతంగా వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బిల్లులు విడుదల చేసి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఒడేటి తిరుపతిరెడ్డి, మేడెం విద్యాసాగర్, నాయకులు, దోనపాటి జనార్ధన్‌రెడ్డి, కొంటర రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన బూత్ అధ్యక్షుల ఎన్నిక

నర్సంపేట, డిసెంబర్ 27, (ప్రభాతవార్త)



పట్టణంలోని భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 నర్సంపేట టౌన్ రిటర్నింగ్ ఆఫీసర్ సహాయ ఎన్నిక ఇంచార్జి కొంకీశ విగ్నేష్‌గౌడ్, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణగౌడ్, ఓబీసీ, మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నూతన బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. 175 బూత్ అధ్యక్షులుగా బూర్గు సాయిరాజ్‌గౌడ్, 176 బూత్ అధ్యక్షులుగా చిలువక కుమారస్వామి, 159 బూత్ అధ్యక్షులుగా పోలు సత్యంని భారతీయ జనతా పార్టీ నూతన బూత్ అధ్యక్షుల ఎన్నికల్లో ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# సమ సమాజ నిర్మాణమే సిపిఐ ధ్యేయం

**అంతరాలు లేని సమాజం కోసం**

**కమ్యూనిస్టుల పోరాటం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్**

**ఘనంగా సిపిఐ శత**

**జయంతి వేడుకలు**

*భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

సమ సమాజ నిర్మాణమే ధ్యేయమని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ 100 సంవత్సరాల సందర్భాన్ని పురస్కరించుకొని అరుణ పతాకాన్ని ఎగురవేసి సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ అంతరాలు లేని



సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా కమ్యూనిస్టులు సిపిఐ పనిచేస్తుందని అన్నారు. ఈ 100 సంవత్సరాల సిపిఐ చరిత్రలో ఎన్నో పోరాటాలు నిర్వహించారని భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించి వేలాది ఎకరాల భూములను పేదలకు ఘనత సిపిఐకే దక్కిందన్నారు. అంతేకాకుండా స్వాతంత్రమే ధ్యేయంగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశ స్వాతంత్ర కోసం పనిచేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర అని, నిలువ నీడలేని ఎంతో మంది పేదలకు భూములు ఇండ్ల స్థలాలు ఇప్పించారని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కారల్ మార్క్స్ కాలనీ గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసవాసులందరికీ ప్రభుత్వం ద్వారా పట్టాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గుడిసెల ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎవరైతే అర్హులైన వారు గుడిసెలు వేసుకొని వారికే ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, సిపిఐ వార్డు కౌన్సిలర్ నూకల భూలక్ష్మి, సిపిఐ జిల్లా సమితి నాయకులు కొరిమి సుగుణ, నూకల చంద్ర మొగిలి, నేరెళ్ల జోసెఫ్ వేముల శ్రీకాంత్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, లోకిని రమేష్, గోనెల తిరుపతి, పీక రవి, యాకూబ్ పాషా, గోలి లావణ్య, స్వరూప, సంధ్య, స్వప్న, రజిత 500మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

*గణపురం డిసెంబర్ 27 ప్రభాతవార్త*



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు గణపురం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మౌనం పాటించారు. అనంతరం మన్మోహన్ సింగ్ జ్ఞాపకాలను, అతడు ప్రవేశపెట్టిన పథకాలను, దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓధాకర్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, దూడపాక దుర్గయ్య, దూడపాక అఖిల్, యువజన నాయకుడు పెండ్యాల వెంకటేష్, సమీర్, కొయ్యల శంకర్ ,దూడపాక శంకర్, ముప్పిడి శంకర్, బుక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చేసిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్

**భూపాలపల్లిలో నివాళులర్పించిన ఎమ్మెల్యే జీఎస్సార్**

*భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



స్వర్గీయ భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నివాళులర్పిం చారు. భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు దేవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్ పేరు ప్రఖ్యాతలు పొందారని అన్నారు. పీవీ నర్సింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మన్మోహన్ సింగ్ పూర్తిగా మార్చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా, విలక్షణ పార్లమెంటేరియన్ గా మన్మోహన్ సింగ్ సేవలు అందించారని తెలిపారు. వారి జీవితంలో ఎన్నో కీలక పదవులు అధిష్టించిన ఆయన సామాన్య జీవితం గడిపారని అన్నారు. మన్మోహన్ సింగ్ నిరాడంబరమైన కుటుంబం నుండి వచ్చి గొప్ప ఆర్థికవేత్తగా ఎదిగారని అన్నారు. వివిధ ప్రభుత్వ పదవుల్లో పనిచేసిన ఆయన దేశ ఆర్థిక విధానంపై బలమైన ముద్ర వేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఈరోజు వారు లేని లోటు దేశానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ మధు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కౌన్సిలర్లు ముంజల రవీందర్, దాట్ల శ్రీనివాస్, కురుమల్ల శ్రీనివాస్, చల్లా రేణుక, నాయకులు అప్పం కిషన్ ,బుర్ర కొమురయ్య ,అంబాల శ్రీనివాస్, రామినేని రవీందర్ ,ఆకుల మహేందర్ పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు

**రేగొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ మండల్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ కూడలి వద్ద మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ జ్ఞాపకాలను, ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య , ఉమ్మడి రేగొండ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిల క్రాంతి , ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు రవీందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి,దుగ్యాల స్వామి, నాయకులు కోలేపాక సాంబయ్య, చిలువేరు సాంబయ్య, మైస సంజీవ్, దాట్ల నాగేష్, అన్నారపు వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు లీ.రీ తరుణ్, సామల సురేందర్, పున్నం ప్రవీణ్, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## మాజీ భారత ప్రధాని డా,, మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు

**భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు**

**శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి**

*భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



భూపాలపల్లి మంజూర్ నగర్ లోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గారితో కలసి శాయంపేట బిఆర్ఎస్ నాయకులు దర్శించుకోవడం జరిగింది. అనంతరం భూపాలపల్లి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ భారత మాజీ ప్రధాని డా,, మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి నందం, టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గంటా శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సావుల్ల కిష్టయ్య, కరుణ్ బాబు , గ్రామ శాఖ అధ్యక్షులు గాదె రాజేందర్, దాసి శ్రావణ్ కుమార్, కొమ్మల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యూటిఎఫ్ 6వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

*భూపాలపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



ఈనెల 28 నుంచి 30 వరకు నల్గొండలో జరిగే టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక భూపాలపల్లి హై స్కూల్ ఆవరణలో గోడపత్రికలు ఆవిష్కరించడం జరిగింది. ఈ మహాసభల్లో భాగంగా మొదటి రోజు భారీ ర్యాలీ, పలు విద్యారంగ సమస్యల పై చర్చ, పరిష్కార మార్గాల అన్వేషణ ఉంటుంది. రెండవ రోజు వైజ్ఞానిక ప్రదర్శనలు, విద్యారంగంలో నూతన ఒరవడుల పై చర్చ ఉంటుంది. మూడవ రోజు పలు తీర్మానాలపై చర్చ ఆమోదం, రాష్ట్ర కమిటీ ఎన్నిక ఉంటుందని నక్క తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నక్క తిరుపతి, కొత్త కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మార్త రాజేందర్, కోశాధికారి తిరుపతయ్య, జిల్లా కార్యదర్శులు రామయ్య,రఫీపాషా, కే రమేష్, కే శ్రీధర్, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు మన్మోహన్ సింగ్

*చిట్యాల, డిసెంబర్ 27 ప్రభాతవార్త :*



దేశ ఆర్థిక సంస్కరణలకు ఆద్యం పోసిన గొప్ప మేధావి స్వర్గీ య మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని, ఆయన మరడం దేశానికి తీరని లోట ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ ప్రధాని గా ఆర్థిక వ్యవస్థపై చెరగని ముద్ర వేసిన గొప్ప దర్శానిక వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, యూత్ మండలాధ్యక్షుడు అల్లకొండ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోట్ల రవి, నాయకులు పర్లపల్లి కుమార్, రామిరెడ్డి, ఆరెపల్లి మల్లయ్య, సరిగోమ్ముల సదానందం, అల్లం రాజు, జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి పార్టీకి తీరని లోటు

*టేకుమట్ల డిసెంబర్ 27 ప్రభాతవార్త:*

భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని డాక్టర్ మనోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ. ఆర్థిక వ్యక్తగా, సంస్కారణాల సారథిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పొందారని అన్నారు. దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేసిన గొప్ప మహానీయుడని ఆయన కొనియాడారు. పివి నరసింహ రావు ఆయాంలో ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మన్మోహన్ సింగ్ పూర్తిగా మార్చేశారని ఆయన గుర్తు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి వీరేశం, మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్, పొన్నం సాంబయ్య కాంగ్రెస్ పార్టీ కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమండ్ల క్రాంతి, మండల నాయకులు వంగ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను తీర్చాలి

**-రెగ్యులర్ చేసే వరకు సమ్మె విరమించేది లేదు**

**-ప్రొఫెసర్ డాక్టర్ టి.వెంకట్ రాజయ్య**

*మహబూబాబాద్,డిసెంబర్27,ప్రభాతవార్త:*
గత 22 రోజులుగా సమ్మెలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని తెలంగాణ ఆల్ టీచర్స్ జెఏసి కన్వీనర్, ఇంగ్లీష్ ప్రొఫెసర్, ఇంటర్నేషనల్ యోగా మాస్టర్ డాక్టర్ టి.వెంకట్ రాజయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఏసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవదిక సమ్మెను శుక్రవారం సందర్శించి వారికి మద్ధతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేస్తామని హామి ఇచ్చారని ఇచ్చిన హామిని వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్ష బోధన, బోధనేతర ఉద్యోగులను చర్చలకు పిలిచి వారి సమస్యలను వెంటనే పరిష్కరించి రెగ్యులర్ చేయాలన్నారు. ఉద్యోగులను రెగ్యులర్ చేసే వరకు సమ్మె విరమించేది లేదని, టెంటు తీసేదే లేదని స్పష్టం చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులర్ అయ్యేంత వరకు వారి వెన్నంటు ఉంటానని భరోసా కల్పించారు.



**-డిమాండ్స్:** రెగ్యులర్ చేసే వరకు బెసిక్ పే అమలు చేయాలన్నారు. హెల్త్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. కేర్ టెకర్/వార్డెన్‌ను నియమించాలని, సిఆర్‌టిలకు నైట్ డ్యూటిలు తొలగించాలన్నారు. కేజీబివి ఎస్.వోలకు మోడల్ స్కూల్ ఇంచార్జ్‌ని తీసేయాలన్నారు. ఫైనాన్సి యల్ మెయింటనెన్స్, మైనర రిపేర్‌ల కోసం ప్రతి సంవత్సరం ప్రతి పాఠశాలకు రూ.లక్ష ఇవ్వాలన్నారు. స్కూల్ లో ఇంఫ్రా స్ట్రక్చర్ అందుబాటులో ఉంచాలని, ప్రతి సంవత్సరం జూన్‌లోనే విద్యార్థులకు సామాగ్రి అందజేయాలన్నారు. విద్యార్థుల డైట్ చార్జీలు 1500కు పెంచాలన్నారు. బోధన, బోధనేతర సిబ్బందికి సిఎల్‌లు 15 నుండి 27కి పెంచాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.10లక్షలు అందజేయాలన్నారు. ఏదైనా కారణం చేత ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ వంశీకృష్ణయాదవ్, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం బాధాకరం

**-వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్27,ప్రభాతవార్త:*



దేశ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం బాధాకరమని మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ అన్నారు. శుక్రవారం మార్కెట్ యార్డులో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారన్నారు. నాటి ప్రధాని పి.వి నర్సింహరావు కెబినెట్‌లో మన్మోహన్‌సింగ్ ఆర్థిక మంత్రిగా పనిచేసి ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని వారి మేదస్సుతో అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తుచేశారు. తర్వాత 2004 నుండి 2014వరకు భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. 2005లో జాతీయ ఉపాధి హామి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ ప్రజలకు ఆర్థిక వెసులు బాటు కల్పించిన మహోన్నత వ్యక్తి మన్మోహన్‌సింగ్ అని కొనియాడారు. అతని హాయం లోనే తెలంగాణ రాష్ట్రం ప్రకటించడం జరిగిందని గుర్తుచేశారు. దేశంలో అనేక పదవులు చేపట్టి దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వారి మరణంతో యావత్ దేశం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైయ్యారని అన్నారు. మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ మోహన్ లోయ, డైరెక్టర్ వెంశెట్టి యాకాంబ్రం, మార్కెట్ కార్యదర్శి షంషీర్, సూపర్‌వైజర్ సంఘ రమేష్, డాటా ఆపరేటర్ భవాని, మార్కెట్ సెక్యూరిటి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బయ్యారం నాయి బ్రహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

*బయ్యారం,డిసెంబర్27,ప్రభాతవార్త:*



బయ్యారం మండల నాయి బ్రహ్మణ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడు దాసరి యాకయ్య, ఉపాధ్యక్షులుగా మద్దికుంట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మద్దికుంట్ల శ్రీను, కోశాధికారి దాసరి చిన్న సతీష్, ప్రచార కార్యదర్శి ఎలూరు నరేష్, డైరెక్టర్‌గా దాసరి సతీష్ పెద్ద, సభ్యులుగా మద్దికుంట్ల కృష్ణ, మద్దికుంట ప్రసాద్, దేశాయి రాము, నిమ్మల శ్రీను, తుపాకుల వినయ్, రాసమల్ల వినయ్, దాసరి వీరభద్రం, దాసరి సతీష్ పెద్ద, దాసరి వీరన్న, దాసరి సైదులు, ఆలేటి గణేష్, ఆదిమూల ఇంద్రయ్యలను ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్య,వైద్య రంగానికి పెద్దపీట

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్,డిసెంబర్27,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేశారని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా పేద ప్రజలు వస్తారని వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం డయాలసిస్ సెంటర్‌ను పనులను పరిశీలించి పనులు త్వరిత గతిన పూర్తిచేయాలని లేనియెడల తగు చర్యలు ఉంటాయన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను పరిశీలించి బయటి కంటే రోగులకు తక్కువ ధరలకు భోజనం అందించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎమ్మెల్యే వెంట డాక్టర్ వెంకట్, డాక్టర్ రాంరెడ్డి, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్ధరించాలి

*బయ్యారం,డిసెంబర్27,ప్రభాతవార్త:*



రాష్ట్రంలో ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్దరిం చాలని రాష్ట్ర ఆదర్శరైతు సంఘం అధ్యక్షుడు కసన బోయిన లింగయ్యయాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బయ్యారంకు చెందిన గండ్రాతి భాస్కర్‌రెడ్డిలు రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ కమిటీ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డిని పాతలింగాల గ్రామంలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శరైతులు రైతులకు చేరువగా 8సంవత్సరాల పాటు సేవలందించామని అన్నిశాఖలతో సమన్వయ పరుచుకుంటూ గ్రామస్థాయిలో సేవలు అందించినట్లు గుర్తుచేశారు. స్వామినాదన్ కమిషన్ ద్వారా రైతులను అభివృద్ధి పరిచేందుకు తిరిగి ఆదర్శ రైతుల వ్యవస్థను రాష్ట్రంలో పునరుద్దరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రాంరెడ్డి గోపాల్‌రెడ్డి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామి ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేదరమెట్ల కోటేశ్వరరావు, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, డివిజన్ కార్యదర్శి నాయిని ఇంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సైదులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం


## కురవి ఆలయ కొబ్బరిముక్కలు, తల నీలాల వేలంపాట

*కురవి,డిసెంబర్27,ప్రభాతవార్త:*



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి ఆలయంలో శుక్రవారం దేశాదాయ, ధర్మాదాయ శాఖ డివిజన్ ఆర్.సమత, ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, ఈవో సత్యనారాయణ సమక్షంలో ఆలయానికి చెందిన భక్తులు సమర్పించిన కొబ్బరి ముక్కలు పొగుచేసుకునే లైసెన్స్ హక్కు, భక్తులు సమర్పించిన తల నీలాల తీసుకునే లైసెన్స్ హక్కులకై బహిరంగ వేలం నిర్వహించారు. తల నీలాల వేలం పాట గతంలో కంటే తక్కువగా వేలం పాట జరుగడంతో తాత్కాలికంగా రద్దు చేసి, తదుపరి నిర్వహిస్తామని వారు తెలిపారు. తెలిపారు. కాగా కొబ్బరిముక్కల వేలంపాటలో ఎస్.సిద్దార్థ రూ.19,20,000/- పాడి వేలంపాటను దక్కించుకున్నారు. అదేవిధంగా ఆలయ తూర్పు రాజగోపురం ప్రక్కన ఖాళీ స్థలంలో దుకాణం నడుపుకొనుటకు కేవలం ఒక్కరు మాత్రమే కోటేషన్ సమర్పించగా ఈ వేలాన్ని కూడా మరోరోజు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బి.శ్రీనివాస్, చిన్నం గణేష్, జానర్ధన్‌రెడ్డి, బిక్షపతి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబివి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

*బయ్యారం,డిసెంబర్27,ప్రభాతవార్త:*



బయ్యారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కాళోజి గుడ్‌ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులైన దాతలు తోడెటి వెంకన్న, మామిళ్ల భస్కర్, సి.హెచ్ సాయికుమార్‌లు అందజేసిన స్టడీ మెటీరియల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి శుక్రవారం విద్యార్థినిలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విని స్టడీ మెటీరియల్ సహాయంతో మంచి మార్కులు సాదించాలన్నారు. జిల్లాలోని ఐదు పాఠశాలలో స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయడంతో కాళోజి గుడ్‌ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ప్రత్యేక అతిథిగా మైస శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత మార్కులు సాదించి జిల్లాకు పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహరావు, ఎంఈవో దేవేంద్రచారి, ఎసిజిఈ మందుల శ్రీరాములు, ఎఫ్ఏఓ మహంకాళి బుచ్చయ్య, పూర్ణచందర్, ఆగుర్తి సురేష్, ఉపాద్యాయునిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజంకై సిపిఐ పోరాటం

*కురవి,డిసెంబర్27,ప్రభాతవార్త:*



అసమానతలు లేని సమాజంకై పోరాడుతున్న సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. సిపిఐ ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో తనదైన పాత్ర పోషించి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచి కార్మికులకు హక్కులను సాదించిన పెట్టిన ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు. పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలు చేసి సజీవమైన వందేళ్ల ఘణ చరిత్ర కలిగింది ఒక్క సిపిఐ పార్టీమాత్రమే అన్నారు. మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, బుర్ర సమ్మయ్య, తురుక రమేష్, వెంకన్న, సారయ్య, ఉప్పలయ్య, నాగరాజు, రవి, నర్సింగం, గురవయ్య, కొమురయ్య, వీరన్న, నాగమణి, మల్లమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిలో స్టడీ మెటీరియల్ పంపిణీ

నెల్లికుదురు,డిసెంబర్ 27, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మండల వాసి,జిల్లా నాయకులు ఎదెళ్ళి యాదవరెడ్డి అందచేసిన స్టడీ మెటీరియల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థినీలకు అందచేసినట్లు ఎంఈఓ రాందాస్ తెలిపారు.ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ....విద్యార్థులు ఉపాధ్యాయులు భోదించిన పాఠాలతోపాటు ఈ స్టడి మెటీరియల్‌ను క్షుణంగా చదివుకుని మంచిమార్కులు సాధించాలని సూచించారు ఏసీజీఇ మండల శ్రీరాములు,ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్,రిసోర్సు పర్సన్ ఆగుర్తి సురేష్,ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## మన్‌మోహన్ సింగ్ మృతి తీరనిలోటు

నెల్లికుదురు,డిసెంబర్ 27, ప్రభాతవార్త



భారతదేశ మాజీ ప్రధాని,ఆర్ధిక నిపుణులు మన్‌మోహన్ సింగ్ మృతి జాతీయ కాంగ్రేస్‌కు తీరనిలోటని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో మాజీ పిఎం మన్‌మోహన్‌సింగ్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తు,చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా పేదల సంక్షేమానికి కృషి చేయడంతోపాటు,భారత ఆర్ధిక సరళీకరణకు రూపశిల్పిగా సేవలందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బాస్కర్‌నాయక్,యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్,నాయకులు దాసరి ప్రకాష్,వెన్నం క్రాంతి,ప్రశాంత్,పులి నర్స య్య,పులి శ్రీనువాస్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల టొకెన్ సమ్మె

ఇనుగుర్తి,డిసెంబర్ 27, ప్రభాతవార్త



తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం జెఎసి పిలుపు మేరకు మండల కేంద్రంలోని పెద్దభస్టాండ్ ఆవరణలో జిపి సిబ్బంది చేస్తున్న టొకెన్ సమ్మె శుక్రవారం ప్రారంభించారు. అంతకు ముందు భారత మాజీ ప్రధాని డా.మన్‌మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం జిపి కార్మికుల సంఘం మండల అధ్యక్షులు బొల్ల రాములు మాట్లాడుతూ...ఈ సమ్మెకు సిఐటియు, ఏఐటియుసీ, టియుసిఐ, ఐఎఫ్‌టీయు తెలంగాణలోని వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయని,మల్టిపర్పస్ విధానాన్ని రద్దుచేసి శ్రమకుతగ్గ వేతనం ఇవ్వాలని పలు డిమాండ్లను చేశారు.జిపి కార్మికుల సమ్మెకు ఉమ్మడి మండల అధ్యక్షులు జయరాజ్,బిఆర్ఎస్ నాయకులు మండల వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి,పింగిలి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బానోతు అరుణ హరిచంద్,లింగాల శ్రీనివాస్,ఎండి అమీర్‌లు సంఘీ భావం తెలిపారు. జిపి కార్మికులు యాకలక్ష్మి, ఎల్లయ్య, వీరయ్య, నాగయ్య, చందు, యాకమ్మ, దర్గయ్య,ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉపాధిపథకం ఆద్యుడు మన్‌మోహన్‌సింగ్

ఇనుగుర్తి,డిసెంబర్ 27, ప్రభాతవార్త



పేద ప్రజలకు ఉపాధిపథకంను ప్రవేశపెట్టి పనిదినాలు కల్పించడానికి ఆద్యుడు మాజీ భారత ప్రధాని మన్‌మోహన్‌సింగ్ సేవలు వెలకట్టలేనివని పలువురు కాంగ్రేస్ పార్టీ నాయకులు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రేస్‌పార్టీ కార్యాలయంలో మాజీ భారత ప్రధాని డా.మన్‌మోహన్‌సింగ్ మృతిపట్ల సంతాపం తెలియచేస్తూ,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరు అశోక్,గుజ్జునూరి బాబురావు,గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి,చిన్నాల కట్టయ్య,కొట్టం మహేందర్,కొట్టం రాము,వల్లంల మురళి,మిట్టు నాయక్,మంహాకాళి రాము,గండు అజయ్,నాగెల్లి సుధీర్, కుంచాల రమేష్,అల్లవు రాములు,జాటోతు శ్రీను,తిరుపతి రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను డిఎస్పి తనిఖీ

చిన్నగూడూరు,డిసెంబర్27,ప్రభాతవార్త



చిన్నగూడూరు పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా తొర్రూరు డిఎస్పి కిషోర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి రికార్డులను తనిఖి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్యతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పిర్యాదు దారులతో మర్యాదగా నడుచుకోవాలన్నారు. స్టేషన్‌కు వస్తే వారి సమస్యకు పరిష్కారం లభిస్తుందనే భరోసా వారిలో కల్పించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా నూతన విధుల్లో చేరిన పోలీస్ కానిస్టేబుల్స్‌కు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో మరిపెడ సిఐ రాజ్‌కుమార్, చిన్నగూడూరు ఎస్సై ర్నూసీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగుల సమ్మె

చిన్నగూడూరు,డిసెంబర్27,ప్రభాతవార్త



రాష్ట్ర గ్రామపంచాయతీ సిబ్బంది జెఎసి పిలుపులో భాగంగా శుక్రవారం చిన్నగూడూరు మండలకేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఉద్యోగుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ సమ్మెలో గ్రామపంచాయతీల మండల అధ్యక్షుడు ఆదిబాబు, ఉపాధ్యక్షుడు ఉపేంద్రచారి, కార్యదర్శి వెంకన్న, కోశాధికారి కృష్ణ, మహిళా అధ్యక్షురాలు ఉపేంద్ర, కార్యవర్గ సభ్యులు గణేష్, కిరణ్, సీతయ్య, శ్రీను, మహేందర్, మమత, పద్మ, నాగమ్మ, సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న సాంప్రదాయక క్రీడలు

చిన్నగూడూరు,డిసెంబర్27,ప్రభాతవార్త



మారుతున్న కాలానికి అనుగుణంగా క్రీడలు మారుతుండడంతో సాంప్రదాయక క్రీడలు కనుమరుగవ ుతున్నాయి. నేటి యువత మొబైల్ గేమ్స్, వీడియోగేమ్స్‌కు బానిస అవడంతో శారీరక శ్రమ లేక పిల్లల్లో ఎదుగుదల మందగిస్తుంది. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో పిల్లలు మండలకేంద్రంలో శుక్రవారం సాంప్రదాయక క్రీడ నాలుగురాళ్ల ఆట ఆడడం వార్త కెమెరాకు చిక్కింది. సాంప్రదాయక క్రీడలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పలువురు పెద్దలు చిన్నారులకు ఆటను నేర్పించారు.

# తొర్రూరు వార్త

## న్యూడెమక్రసి విలీనసభను జయప్రదం చేయండి

గార్ల, డిసెంబర్27 ప్రభాతవార్త:



వివిధ కారణాలతో రెండుగా విడిపోయిన సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి పార్టీలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగే ఐక్యం చేసే విలీనసభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో విలీన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు విప్లవ ఉద్యమాలు చీలిక ఏర్పాటుతో పేదప్రజలకు అనేక నష్టాలను కలిగించిందని, అంతేకాక విప్లవోద్యమం ఎక్కువగా నష్టపోయిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్‌లో ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుతు పరిష్కరించాలని సూచించారు. ఈవిలీన సభకు ప్రగతిశీలశక్తులు, విద్యార్థి మేధావులు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు మనోహర్, మాలోత్ మాన్య, పివైఎల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ గణేష్, పివైఎల్ మండల నాయకులు ఎర్రగడ్డ కొండల్‌రావు, చింతలచెరువు మధు, తదితరులున్నారు.

## కార్మికుల మల్టిపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి

గార్ల, డిసెంబర్27 ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బండలన అప్పిరెడ్డి, సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్,లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రయూనియన్ కమిటి పిలుపు మేరకు రెండు రోజుల పాటు నిర్వహించనున్న టోకెన్ సమ్మె శిభిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. గ్రామపంచాయితీ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోకెన్ సమ్మె శిభిరాన్ని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సందర్శించారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కార్మికులకు ఇచ్చిన హామీలు చేసేందుకు, సమస్యలను ప్రభుత్వం దృషికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి నివాళ్ళు అర్పించారు. ఈకార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు పిడమర్తి దాసు, రమేష్, దస్తగిరి, నరేష్, ప్రభాకర్, సాయి, అశోక్, శ్రీను, వీరస్వామి, తదితరులున్నారు.

## ఎస్టి కార్పోరేషన్ రుణాలు మంజూరు చేయాలి

గార్ల, డిసెంబర్27 ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామపంచాయితీలలో ఎంపికైన లబ్దిదారులకు ట్రైకాలోన్ యూనిట్ ప్రకారం వెంటనే రుణాలు మంజూరు చేయాలని బహుజన సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్ననాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రానికి వచ్చిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరంకనకయ్యకు పార్టీ ఆధ్వర్యంలో రుణాలు మంజూరు విషయంలో ప్రభుత్వంతో చర్చించి మంజూరుకు తమవంతు కృషి చేయాలని వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా రుణాలు మంజూరు అయ్యేవిధంగా కృషి చేసి వారిని ఆర్ధికంగా ఆదుకోవాలని కోరారు. లేని యెడలా వచ్చే స్థానిక ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పనున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సంపత్, నరేష్, సురేష్, తదితరులున్నారు.

## గూడూరులో పంచాయతి కార్మికుల సమ్మె

*గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి పిలుపు మేరకు శుక్రవారం గూడూరు మండలానికి చెందిన పంచాయతి కార్మికులు టోకెన్ సమ్మె చేపట్టారు. ఈమేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలో టెంటు వేసి బైఠాయించారు. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన నినాదాలు చేస్తూ సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పంచాయతి సిబ్బందికి ప్రత్యేక వేతన గ్రాంటు ఏర్పాటు చేసి బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, రెండవ పిఆర్‌సి పరిధిలోకి తెచ్చి జిఓ నం. 60 ప్రకారం క్యాటగిరి వారీగా వేతనాలు చెల్లించాలని, ఎంపిడబ్ల్యు వ్యవస్థను రద్దు చేయాలని, జిఓ 51ని సవరించాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ



రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, మృతి చెందిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేసారు. రెండు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా మొదటిరోజు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు ఎండి మొహినొద్దీన్, బి వెంకటయ్య, ఎ సత్యనారాయణ, సామ్యా, లాలు, వెంకటస్వామి, అశోక్, మహేందర్, వెంకటాచారి, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

*కొత్తగూడ డిసెంబర్ 27 ప్రభాతవార్త*

భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో గురువారం కాలం చెందారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించిన అతని మార్గదర్శకత్వంలో భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉద్భవించింది ,వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ నిమిషం మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో చల్ల నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పుల్లున్న పుష్పలత శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి కొత్తగూడ, రాజం సారంగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గుమ్మడి సమ్మయ్య మాజీ సర్పంచ్ ఆదర్శ రైతు మండల అధ్యక్షులు, బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, బోయినేని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు, ముడిక సంతోష్ సీనియర్ నాయకులు, ఇర్ప రాజేశ్వర్ మాజీ సర్పంచ్, ఈసం స్వామి మాజీ సర్పంచ్, బోడ ఈరియా నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు, గుంటుక శ్రీనివాస్ మండలం నాయకులు, కట్రోజు బిక్షపతి బీసీ సెల్ మండల నాయకులు, తోలం అనంతరావు, నోముల ప్రశాంత్ యాదవ్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి, శిరబోయిన కళ్యాణ్, సోలెం వెంకన్న, భానోత్ వినోద్ ఉమ్మడి మండలాల విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు, గొంది రాజు కాంగ్రెస్ పార్టీ ఎన్రోలర్, మెకానిక్ కృష్ణ, టెంటు వెంకన్న, టౌన్ సోషల్ మీడియా సిరిగిరి సురేష్, ఇర్ప వెంకన్న, మల్లెల లక్ష్మణ్, తదితరులు శ్రద్ధాంజలి ఘటించి ఘననివాళులు అర్పించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

*కొత్తగూడ డిసెంబర్ 27 ప్రభాతవార్త :*




మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు బుగ్గ పద్మ మొండ్రాయిగూడెం కు చెందిన రూ. 45000 చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్ట ర్ బొల్లు రమేష్, గోవిందాపురం మాజీ సర్పంచ్ ఇర్ప రాజేశ్వర్, ఈక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింట్లో పవిత్ర ధనుర్మాసం లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

*కొత్తగూడ డిసెంబర్ 27 ప్రభాతవార్త*

:మార్గశిర మాసం (ధనుర్మాసం) ను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యు లఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను మండలం లోని పాతగుంపు ఏరియా లో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథముల ప్రచారం జరిగినది. మార్గ శిర మాసం లో శిరము అనగా తల అని మార్గం అనగా దారి అని, తల లోనికి దారి అనే విధానం ఉన్నది అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. దీపావళి పండుగ అర్థం ప్రకారం గురువు యొక్క జ్ఞానాగ్ని ని పొందిన శిష్యుడు కార్తీక మాసం లో దీపవు వెలుగు లో అనగా యోగ మార్గం లో ప్రయాణించిన శిష్యుడు ఇక్కడ మార్గశిర మాసం లో తలలోని ఆత్మ వద్దకు చేరుటకు సులభముగా దారి ఏర్పడుతుంది అనేందుకు గుర్తు గా ఉంది. కాబట్టి మార్గశిర మాసం లో ఎంతో భక్తి ప్రపత్తులతో ఉండాలి, దైవ భక్తి తో గ్రంథ పఠనం తో జ్ఞానం లో ఉండాలని ప్రబోధించారు. మార్గం లో ప్రయాణించి జీవుడు తాను శూన్య మానమైన ధనుర్మాసం లో గురువును శరణు వేడి తాను శూన్యంగా మిగిలిపోతే ఉత్తరాయణం లో మోక్షం నకు చేరగలడు కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షులు సభ్యులు కృష్ణవేణి, రజిత, లలిత, హేమలత, సుష్మ, పాపక్క, వరుణ్, వీరలక్ష్మి, హేమశ్రీ, ఇందు శ్రీ, ధనలక్ష్మి, స్వరూప, రేఖ లు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో పులి కలకలం

### ప్రజలను అప్రమత్తం చేసిన అటవీశాఖ అధికారులు పాదముద్రల ఆధారంగా గుర్తించే ప్రయత్నం కొత్తగూడ ఎఫ్ ఆర్ ఓ వజహత్

*కొత్తగూడ డిసెంబర్ 27 ప్రభాతవార్త :*

ఏజెన్సీలో చాలా రోజుల తరువాత పులి సంచరిస్తుందనే సమాచారం గిరిజన ప్రాంత ప్రజల్లో కలకలం రేపింది. మండలంలోని ఓ టాయి, కోనాపూర్, సాధిరెడ్డిపల్లి పరిధిలోని ఉన్న అటవీ ప్రాంతాన్ని డీ ఎఫ్ ఓ విశాల్, ఎఫ్ డీ ఓ చంద్రశేఖర్ లా ఆదేశాలమేరకు నర్సంపేట రేంజ్ పరిధిలోని నీ మూడు చుక్కలపల్లి పరిధిలో ఉన్నటువంటి కొత్తగూడ రేంజ్ అటవీ ప్రాంతాన్ని రేంజ్ అధికారి వజహత్ నేతృత్వంలో ఆ ప్రాంతాలాన్ని క్షుణంగా పరిశీలించారు. అటవీ జంతూ పులను ఈ ప్రాంతంలో తిరిగినట్టు ఏమైనా పాదముద్రలు ఉన్నాయా? ఏ జంతువు అనేది వాటి పాదముద్రల ఆధారంగా గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అవసరమైతే అనుమానాస్పద ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలు పెడతామన్నారు. అలాగే కోనాపూర్, సాధిరెడిపల్లి, ఓటాయి, సమీప గ్రామప్రజలు ప్రయాణాలు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రేంజర్ అధికారి వజహత్ ఆయన వెంట్ల డి ఆర్ ఓ కరుణ, సెక్షన్ ఆఫీసర్ రాజేష్, బీట్ ఆఫీసర్లు వేణు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## గంగారం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*గంగారం డిసెంబర్ 27ప్రభాతవార్త*



కోనాపురం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం గురువారం నల్లబెల్లి మండలం అటవీ ప్రాంతంలో పెద్దపులి అడుగు జాడల్ని గుర్తించిన ప్రజలు, నిర్ధా రించిన అటవీ శాఖ అధికారులు. అవే గుర్తుల్ని ఈరోజు కొత్త గూడ మండలం లో గుర్తించడం జరిగి ంది. కావున గంగారం మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండగలరు అని గంగారం ఎస్ ఐ రవికుమార్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల కాపర్లు కొద్దిరోజులు పశువులు మేపడానికి అడవికి వెళ్లకపోవడం మంచిది. ప్రజలంతా తమ వ్యవసాయ పనులను త్వరగా ముగించుకొని చీకటి పడక ముందే ఇంటికి చేరుకోగలరు రాత్రి వేళలో బయట తిరగడం శ్రేయస్కరం కాదు తప్పని పరిస్థితుల్లో ఒంటరిగా వెళ్లకుండా ఉండడం మంచిది ఒకవేళ మీ గ్రామాల్లో పెద్దపులి సంచారానికి సంబంధించి ఎటువంటి ఆనవాళ్లు గుర్తించిన వెంటనే పోలీసువారికి మరియు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగలరాని పుకార్లను వ్యాప్తి చేయవద్దు, ఎటువంటి సమాచారం ఉన్న అధికారులకు తెలియజేయవలసిందిగా గంగారం ఎస్ ఐ రవికుమార్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు




## విలీన సభకు తరలిరావాలి

*గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



ఈనెల 28న హైదరాబాద్‌లోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని గూడూరు, కొత్తగూడ సబ్‌డివిజన్ కమిటీ నాయకులు గజ్జి లింగన్న, ఇడంపాక శ్రీశైలంలు కోరారు. ఈమేరకు విలీనసభకు చెందిన వాల్‌పోస్టర్లను శుక్రవారం గూడూరులో ఆవిష్కరించారు. ప్రజాయుద్ధ పంథా ప్రతిఘటన పోరాటాలను మరింత ముందుకు తీసుకుపోవడానికి బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణం కొరకు ఈ రెండు పార్టీల విలీనం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, కుమార్, యాకయ్య, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారి పంబారట్టు

*కేసముద్రం, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

శ్రీధర్మశాస్త అయ్యప్ప నామస్మరణతో కేసముద్రం పట్టణం శుక్రవారం మారుమోగింది. అయ్యప్ప మాలధారుల ఆధ్వర్యంలో చేపట్టిన నగర సంకీర్తన కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది. మండల పూజ ముగింపు ఉత్సవాల్లో భాగంగా స్థానిక అయ్యప్పస్వామి ఆలయ గర్భగుడి నుండి ఉత్సవ విగ్రహాన్ని ఏకశిల పదినెట్టాంబడి నుండి తీసుకువచ్చి రథంపై ప్రతిష్టించి పట్టణ ప్రధాన వీధుల్లో ఊరేగించారు. అయ్యప్పస్వాముల భజన కీర్తనలు, నృత్యాలు, మహిళల కోలాటాల ప్రదర్శనల మధ్య ఈ వేడుక కొనసాగింది. నగర సంకీర్తన అనంతరం కేసముద్రం చెరువులో పంబారట్టు జలక్రీడ వేడుక వైభవంగా నిర్వహించారు. జలక్రీడలో భాగంగా అయ్యప్పస్వామికి పసుపుతో శబరిమలై సన్నిధానంలో స్వామివారికి ఏవిధంగా జరుగుతుందో అదేవిధంగా ఇక్కడి ఆలయ ప్రధాన తంత్రి బ్రహ్మశ్రీ విష్ణునారాయణపొట్టి చేతుల మీదుగా కూడా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నగర సంకీర్తన, పంబారట్టు నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుండి అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల అనంతరం మాజీ జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నగర సంకీర్తన, పంబారట్టు వేడుకల్లో అన్నదాన సేవా సొసైటీ అధ్యక్షుడు వోలం చంద్రశేఖర్, కార్యదర్శి పోలేపల్లి యాకుబ్‌రెడ్డి, కోశాధికారి బోగోజు నాగేశ్వరచారి, గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లోనే ప్రసవం

*కేసముద్రం, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

నిండు గర్భవతిని ప్రసవంకోసం 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పురుటినొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బంది ఆమెకు సుఖ ప్రసవం చేయించిన సంఘటన శుక్రవారం కేసముద్రం మండలంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కల్వల గ్రామ శివారు వనాలకుంటతండాకు చెందిన గర్భిణి అయిన ధారావత్ కవితకు పురుటి నొప్పులు రావడంతో తొర్రూరుకు చెందిన 108 అంబులెన్స్‌లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేసారు. ఆసుపత్రికి వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలోనే కవితకు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బందే వాహనాన్ని పక్కకు నిలిపి అందులోనే ఆమె సుఖ ప్రసవం చేయించారు. కవిత పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. సుఖ ప్రసవం చేయించిన అంబులెన్స్ సిబ్బంది చుక్కల రఘు, గంజి నవీన్‌ను తండావాసులు అభినందించారు.



# మార్కెట్ షెట్టర్‌లను అధిక ధరలకు అద్దెకిచ్చిన ట్రేడర్లు

-మార్కెట్ గదులను బయటి వారికివ్వడమేంటి

-ట్రేడర్ల తీరుతో అసహనం వ్యక్తం చేస్తున్న రైతులు

-ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకోవాలంటున్న రైతులు




మహబూబాబాద్,డిసెంబర్27,ప్రభాతవార్త

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు చెందిన కమర్షియల్ గదులను ట్రేడర్లకు ఇచ్చి అందులోనే రైతులకు నగదు అందజేయాలి. అయితే దీనికి విరుద్ధంగా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లోని ట్రేడర్లు గత కొన్ని సంవత్సరాలుగా గదులను తక్కువ ధరలకు అద్దెకు తీసుకొని వారు బయటి వ్యక్తులకు అద్దెకు ఇవ్వడమేంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాము మార్కెట్‌లో విక్రయించిన సరుకుకు సంబందించిన నగదును తీసుకోవడానికి దూరంగా ఉన్న వారి వారి మిల్లులు, ఇండ్ల వద్దకు వెళ్లి నగదును తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం నగదును వారి వద్ద నుండి తీసుకొని వచ్చేసరికి రాత్రి అవుతుందని మార్గమధ్యలో దొంగల భయంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ ట్రేడర్లకు ఇచ్చే గదుల్లో ఒక్కో గదికి రూ.1500 నుండి 2200వరకు ఇస్తున్నారని కాని ట్రేడర్లు అట్టి గదులను బయటి వ్యక్తులకు రూ.8వేల నుండి 10వేలకు వరకు అద్దెకి ఇస్తున్నారని సమాచారం.

-యాకన్న:రైతు



మేము వ్యవసాయ మార్కెట్‌కు దూర ప్రాంతాల నుండి వస్తామని సరుకు విక్రయించుకున్నాక నగదు తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా మార్కెట్ వారు ట్రేడర్లకు గదులను అద్దెకు ఇవ్వగా వారు అందుకు భిన్నంగా బయటి వ్యక్తులకు అధిక అద్దెకి ఇచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ట్రేడర్లు ధాన్యం, చిరుధాన్యాలు ఇతర పంటలు కొనుగోలు చేయడంలో సిండికెట్ అయి రైతులకు నష్టం చేకూరుస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా నూతన పాలకమండలి ఇట్టి విషయంపై దృష్టి పెట్టి రైతులు తాము విక్రయించిన సరుకుకు సంబందించి నగదును మార్కెట్‌లోనే తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

వరంగల్ పోలీస్

కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

హన్మకొండ బ్యూరో ప్రభాత వార్త డిసెంబరు 27.




ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులకతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శుక్రవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు,అదనపు డిసిపి,ఎసిపిలు,ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమ్మోదెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొద్కలెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులకు పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ పెండిరగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తూ సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. డిసిపిలు రాజమహేంద్రనాయక్, రవీందర్, ఏఎస్పి మనాన్ భట్, అదనపు డిసిపి రవితో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డి.ఎస్.పి ఏ సంపత్ రావు

భూపాలపల్లి, ప్రభాతవార్త భూపాలపల్లి



పోలీస్ స్టేషన్ ను శుక్రవారం నాడు వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్క నాటి పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేష్, హోంపాల్, శ్రీలత ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్ కేసుల పురోగతిపై చర్చ

-అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటున్న జడ్జి సురేష్

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్27,ప్రభాతవార్త:




జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మహబూబాబాద్ కన్వీనర్ రెవెన్యూ డివిజన్ ఆఫిసర్లు, తొర్రూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారి మెంబర్లుగా ఉండే కమిటీలో హిట్ అండ్ రన్ కేసుల పురోగతిపై శుక్రవారం చర్చించినట్లు జడ్జి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిట్ అండ్ రన్ కేసుల్లో గుర్తుతెలియని వాహనాలు తగిలి చనిపోయిన వ్యక్తులు సంబంధికులు పోలీన వారిని సంప్రదించగా వారు ప్రథమ సమాచార నివేదికతో పాటు బాధితుని వివరాలను రెవెన్యూ డివిజన్ అధికారులకు పంపగా వారు రెండు నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశంలో చర్చించి పూర్తి సమాచారాన్ని జిల్లా కలెక్టర్‌కు పంపించగా వారు పరిశీలించి బాధితులకు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే 2లక్షల నష్టపరిహారాన్ని చెల్లించడం జరుగుతుందన్నారు. బాధితుల తరుపు బందువులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు

డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి

కోట గుళ్ళలో స్వామివారికి ప్రత్యేక పూజలు

గణపురం డిసెంబర్ 27 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పరకాల లలితా నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ఆలయ పోషకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి, జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, డాక్టర్ ప్రవీణ్ కుమార్ దీపా రేఖ దంపతులు అన్నారు. శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని వారు కుటుంబ సభ్యులతో కలిసి గణపేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. డాక్టర్ దంపతులు మొదట భవానీ మాతకు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం గణపతి, నందీశ్వరునికి గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోమాతలకు పండ్లను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

